
## సిమెంట్ రోడ్డు నిర్మాణంలో నాణ్యత పాటించండి : ఎమ్మెల్యే



రోడ్డు పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

**కొందుర్గు, ఫిబ్రవరి 26, (ప్రభాతవార్త) :** సిమెంట్ రోడ్డు నిర్మాణంలో నాణ్యత పాటించి క్యూరింగ్ చేయాలని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ కోరారు. ఆదివారం మండల కేంద్రంలో పరిగి రోడ్డు నుంచి హనుమాన్ దేవాలయం వరకు రూ.60 లక్షలతో నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డు నిర్మాణం పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. రోడ్డు వెడల్పు నిర్మాణం చేపడుతున్న నాణ్యత వివరాలను మండల వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్ ఎమ్మెల్యేకు వివరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, నాయకులు దామోదర్‌రెడ్డి, రామకృష్ణ, రామగళ్ల సుందర్, కారుకొండ యాదయ్య, గోపాల్‌రెడ్డి, సంజీ వ్‌కుమార్, జగదీశ్వర్‌గౌడ్, మచ్చేందర్‌గౌడ్, ఎ.మాణయ్య, ప్రవీణ్‌గౌడ్, ఎండోమెంట్ చైర్మన్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

## వైభవంగా శ్రీలక్ష్మీనర్సింహ్మ స్వామి బ్రహ్మోత్సవాలు



స్వామి వారికి పూజలు చేస్తున్న విశాలశ్రావణ్‌రెడ్డి

**షాద్‌నగర్, ఫిబ్రవరి 26, (ప్రభాతవార్త) :** షాద్‌నగర్ నియోజకవర్గం కేశంపేట మండల పరిధిలోని బైర్‌ఖాన్‌పల్లిలో శ్రీలక్ష్మీ నర్సింహ్మస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. ఆదివారం నిర్వహించిన స్వామి వారి కళ్యాణోత్సవంలో కేశంపేట జడ్పీటీసీ తాండ్ర విశాలశ్రావణ్‌రెడ్డి హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జడ్పీటీసీ తాండ్రవిశాల శ్రావణ్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆ భగవంతున్ని కోరుకున్నామని అన్నారు. ఆలయ కమిటీ సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# అరకొర స్థలాల్లో క్రీడా ప్రాంగణాలు

## హడావిడిగా గుర్తించి చేతులెత్తేసిన అధికారులు

## అసంతృప్తి వ్యక్తం చేస్తున్న క్రీడాకారులు, ప్రజలు




బండపల్లిలో అరకొర స్థలంలో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణం

**పెద్దేముల్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** గ్రామీణా ప్రాంతాలలో ఉన్న క్రీడాకారులను గుర్తించేందుకు ఆయా గ్రామాలలో క్రీడా పాంగణాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న, సంబంధిత అధికారుల అలసత్వంతో ప్రభుత్వ లక్ష్యం నీరు కారిపోతోంది. పెద్దేముల్ మండలంలోని 37 గ్రామ పంచాయతీలకు గాను 25 గ్రామ పంచాయతీలలో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఒక్కొ క్రీడా ప్రాంగనాణికి సుమారు 20 గుంటల భూమి అవసరం ఉంటుంది. బండపల్లి తదితర గ్రామాల లో కనీసం 5 గుంటల భూమి లేకున్న క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేసి అధికారులు చేతులెత్తేసారు. క్రీడా ప్రాంగణాలకు అవసరమేయ్య స్థలాన్ని చదునుచేసి అందులో వాలీబాల్, లాంగ్ జంప్, హైజంప్ కోసం ఇనుప(రాడ్స్) బార్లు ఏర్పాటు చేయవలసి ఉంటుంది. కాని ఆ స్థలంలో మట్టి దిబ్బలు, చుట్టు ముళ్ళపొదలు, పెద్ద పెద్ద బండ రాళ్ళు ఉన్న వాటిని తొలగించకుండా క్రీడా ప్రాంగణాల బోర్డు పెట్టి చేతులు దులుపుకున్నారు. కనీసం 10 లేదా 15 గుంటల స్థలములోనైనా క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయకుండా అరకోర స్థలాలలో ఇష్టానుసారంగా ఏర్పాటు చేయడంతో ఆయా గ్రామాల ప్రజలు, క్రీడాకారులు అసంతృప్తిని వ్యక్తంచేస్తున్నారు. కొన్నిగ్రామాలలో ఉన్న ప్రభుత్వ భూమి అటవిశాఖ పరిధిలో ఉన్నందున మదనంతాపూర్, దుగ్గాపూర్, కొండాపూర్, ఆత్కూర్, ఎర్రగడ్డతాండా, అడ్కిచెర్ల, పాషపూర్, ఊరెంటితాండా, బాయిమీదితాండాలలో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయలేదు. మంబాపూర్, మంచన్‌పల్లి, మారెపల్లితండాలో ఇంతవరకు స్థలాలను గుర్తించడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు మల్లాగుల్లాలు పడుతున్నారు. సంబంధిత అధికారుల అలసత్వంతో ప్రభుత్వ లక్ష్యం నీరుకారిపోతోందని ఆయా గ్రామాల ప్రజలు, క్రీడాకారులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పందించి అన్ని గ్రామపంచాయతీలలో క్రీడాకారులకు అనుగుణంగా పూర్తిస్థాయిలో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఇదే విషయమై యంపిడిఓ లక్ష్మప్పను వివరణ కోరగా కొన్ని పరిస్థితులతో స్థలాలను గుర్తించలేకపోయామని, త్వరలోనే పూర్తి చేస్తామని తెలిపారు.



ఇనుప బార్స్ పక్కనే ఉన్న పెద్దపెద్ద బండరాళ్ళు

# లారీ యజమానుల సమస్యలు పరిష్కరించాలి

**- తెలంగాణ లారీ ఓనర్ల సంఘం ఉపాధ్యక్షుడు సయ్యద్ సాధిక్**
**- కేంద్ర రవాణ సహాయ శాఖ మంత్రి**
**వికే సింగ్‌ను కలిసిన తెలంగాణ ప్రతినిధులు**



బెంగుళూరు సమావేశంలో మంత్రులను కలుస్తున్న తెలంగాణ లారీ ఓనర్ల సంఘం ఉపాధ్యక్షుడు సయ్యద్ సాధిక్, తదితరులు

**షాద్‌నగర్, ఫిబ్రవరి 26, (ప్రభాతవార్త) :** లారీ యజమానుల సమస్యల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని తెలంగాణ లారీ ఓనర్ల సంఘం ఉపాధ్యక్షుడు సయ్యద్ సాధిక్ కోరారు. బెంగుళూరులో జరుగుతున్న ఆల్ ఇండియా మోటార్, ట్రాన్స్‌పోర్ట్ సమావేశాలకు తెలంగాణ లారీ అసోసియేషన్ తరపున ఆదివారం సయ్యద్ సాధిక్, నవాజ్‌గోరి ఖాలేద్, షాహిర్ తదితరులు వెళ్లారు. ఈ సందర్భంగా కేంద్ర రవాణ సహాయ శాఖ మంత్రి వికే సింగ్, కర్ణాటక, తమిళనాడు, కేరళ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ తదితర దక్షిణ రాష్ట్రాలకు చెందిన పలువురు మంత్రులను కలిసిన తెలంగాణ సమస్యలపై వివరించినట్లు సాధిక్ మీడియాకు తెలిపారు. 15 ఏళ్ల టోల్ గేట్ల ఒప్పందం ఉన్నప్పటికీ టోల్గేట్ల వద్ద డబ్బులు వసూళ్లు జరుగుతున్నాయని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాలకు సంబంధించిన చెక్ పోస్టుల వద్ద రవాణా రంగానికి అనేక ఇబ్బందులు ఉన్నాయని అన్నారు. రాష్ట్రాల మధ్య కామన్ పర్మిట్‌తో పాటు ఓవర్ లోడ్ జరిమానాల సమస్యలను పరిష్కారించాలని కోరారు. దీనిపై పలువురు స్పందిస్తూ చర్యలు తీసుకుంటామని అన్నారు. లారీ యాజమానుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని సయ్యద్ సాధిక్ సూచించారు. తెలంగాణ తరుపున ఈ సమావేశాలకు హాజరు కావడం చాలా సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు. రవాణా రంగంపై ఉన్న ఒత్తిడిని తొలగించేందుకు కేంద్ర సర్కార్ నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరారు.



హాత్ సే..హాత్ జోడో కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్

## వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

**మాజీమంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్**

**వికారాబాద్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** రాబోయే ఎన్నికల్లో కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమే వస్తుందని మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఆదివారం ధారూర్ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హాత్ సే..హాత్ జోడో కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికి వెళ్ళి కాంగ్రెస్ అధికారంలో ఉండగా చేసిన అభివృద్ధి పనులు, రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టబోయే పనులను వివరించారు. ఈ సందర్భంగా ప్రసాదకుమార్ మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోడీ కుబేరులైన ఆదాని అంబానీ లకు వత్తాసు పలుకుతూ సామాన్య ప్రజల నడ్డి విరుస్తురని ఆరోపించారు. బీఆర్ఎస్, బీజేపీ ప్రభుత్వాలు దొందు.. దొందే అనే చందంగా మారాయని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రూ. 500 లకే వంట గ్యాస్ ఇచ్చి మహిళల ు ఆదుకుంటామని అన్నారు. ఎన్నికల సమయంలో నరేంద్ర మోడీ నల్లధనాన్ని వెలికి తీస్తానని, ప్రతి ఖాతాదారుని అకౌంట్లో 15 లక్షలు జమ చేస్తామని చెప్పారని, ఇప్పటికీ 15 రూపాయలు కూడా ఖాతాల్లో జమ చేయలేదని విమర్శించారు. కోటి ఉద్యోగాలు కల్పిస్తామని మాట ఇచ్చి గద్దెనెక్కిన తర్వాత హామీల ు మరిచి పోయారని ఆరోపించారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానని చెప్పి మొదటి హామీ విస్మరించారని దుయ్యబట్టారు. దళితులకు మూడు ఎకరాల భూమి, నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి చెల్లిస్తామని ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత హామీల ఊసే ఎత్తడం లేదని విమర్శించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుమ్ముకై నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచి, సామాన్య ప్రజలు ఒక్క పూట తిండి తినలేని పరిస్థితి దాపురించిందని దుయ్యపట్టారు. దళిత బంధు పథకంతో దళితుల రూపురేఖలు మారుస్తామన్న ముఖ్యమంత్రి ఏ ఒక్క దళితునికి ఉపయోగకరం లేకుండా చేశారని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ పదవీకాలం పూర్తవుతున్న ఏ ఒక్క అభివృద్ధి ప ులు చేయకపోవడం విచారకరమని అన్నారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రఘువీరారెడ్డి మాట్లాడుతూ, ధారూర్ మండల ప్రజల ు ఎన్నటికీ మర్చిపోలేనని, ఏ ఆపద వచ్చినా ఫోన్ చేస్తే వెంటనే ఆదుకుంటానని అన్నారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ ల ు మట్టి కరిపించి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఆయన కోరారు. దేశంలో రాహుల్ గాంధీని ప్రధానిగా చూడాలని, రాష్ట్రంలో రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేయాలని, వికారాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరవేసి ప్రసాద్ కుమార్ గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు విజయభాస్కర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి రాములు, బంట్వారం మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేష్, నాయకులు ఎర్రవల్లి జాఫర్ పాల్గొన్నారు.

# కులవృత్తులకు ప్రభుత్వం పెద్దపీట : ఎమ్మెల్యే



మాట్లాడుతున్న ఎమ్మెల్యేం మంచిరెడ్డికిషన్‌రెడ్డి

**యాచారం, ఫిబ్రవరి26, ప్రభాతవార్త :** కుల వృత్తుల నంక్షేమం నైపున్యంతో మరింత అభివృద్ధి జరుగుతుందని ఇబ్రహింపట్నం శాసన సభ్యులు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి తెలిపారు. ఆదివారం యాచారం మండల కేంద్రంలో కవయిత్రి మొల్ల విగ్రహవిష్కరణ ఘనంగా నిర్వహించారు. అనంతరం సాగర్ రహదారి పై ర్యాలీ నిర్వహించి, మండల కేంద్రంలో ఉన్న సాయిశరణం గార్డెన్‌లో కుమ్మరుల ఆత్మగౌరవ సభ యాచారం మండల కుమ్మర సంఘం ఆద్వర్యంలో సంఘం యువజన విభాగం జిల్లా అధ్యక్షులు అడాల గణేష్ అధ్యక్షతన, సంఘం మండల అధ్యక్షులు కోండాపురం శ్రావణ్‌కుమార్ అద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే, ఎంపిపి కోప్పు సుకన్యభాష, జడ్పిటిసి చిన్నోల్ల జంగమ్మయాదయ్య హాజరై మాట్లాడుతూ..త్వరలో మండల కేంద్రంలో కుమ్మర కుల సంఘానికి రెండు ఎకరాల భూమిని కేటాయించి వృత్తి నైపుణ్యం శిక్షణ తరగతుల పెంపుకు కృషి చేస్తానని తెలిపారు. నియోజకవర్గం లోని నాలుగు మండలా లకు రెండు ఎకరాల చోప్పున్న భూమిని కేటాయించి సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఐక్యతతోనే సమన్వయం సమిష్టి కృషి జరుగుతుం దన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్య మంత్రి కేసిఆర్ అన్ని కూలాలకు సమన్యాయం చేస్తు నిధులు మంజురు చేస్తు సంక్షేమం పథకాలతో దేశానికే అదర్శంగా తీర్చిదిద్దారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ చంద్రయ్య, జిల్లా గ్రంథాలయ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, పిఎసిస్ చైర్మన్ తోటిరెడ్డి రాజేందర్‌రెడ్డి, సర్పంచ్ ముదిరెడ్డిశ్రీధర్‌రెడ్డి కుమ్మర సంఘం రాష్ట్ర అధ్యక్షులు నడికుడి జయంత్‌రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్కాజ్ గిరి దయానంద్‌రావు, రాష్ట్ర ప్రచార కార్యదర్శి విరన్న, నడికుడి కృష్ణ, కోండాపురం శ్రీశైలం, కోండాపురం నాగరాజు, కోండాపురం మల్లేష్, చిలుకురి నర్సింహ్మ, చిలుకురి బాలకృషి, సంగెం వంశి, ఎరుకోండ రాములు పాల్గోన్నారు.

# కేంద్రప్రభుత్వ పథకాలతో ప్రజలకు ఎంతోమేలు

**బిజెపి జిల్లా నాయకులు పాతూరి సుధాకర్‌రెడ్డి**



ఎన్ఎఫ్‌సీనగర్‌లో జరిగిన బిజెపి కార్నర్ మీటింగ్‌తో మాట్లాడుతున్న బిజెపి నేత సుధాకర్‌రెడ్డి

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేసి రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని బిజెపి జిల్లా నాయకులు పాతూరి సుధాకర్‌రెడ్డి పేర్కొన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్ఎఫ్‌సీనగర్ చౌరస్తాలో జరిగిన ప్రజాగోస-బిజెపి భరోసా కార్యక్రమంలో భాగంగా స్వామివివేకానంద శక్తి కేంద్రం ఇంచార్జ్ కొమ్మిడి మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్నర్‌మీటింగ్‌లో సుధాకర్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. సీఎం కేసీఆర్ తన కటుంబానికి ప్రయోజనం కలిగించేలా అవినీతి కార్యక్రమం చేపడుతున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ఆయూష్‌మాన్‌భారత్, ఈశ్రమ్‌కార్డు వంటి పథకాలను అమలు చేస్తుందని ప్రజలు అందరూ ఈఆరోగ్య పథకానికి ధరఖాస్తు చేసుకునేలా కార్యకర్తలు అవగాహన కల్పించాలని సూచించారు. కేసీఆర్ రాచరిక, కుటుంబ, నియంత పాలన అంతం చేయాలని రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన రీతిలో గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు. గల్లీ నుంచి ఢిల్లీ దాకా ప్రజాప్రతినిధులు దోపిడి పాలన చేస్తూ ప్రజా సమస్యలను విస్మరిస్తున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ పథకా లతో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను రాష్ట్ర ప్రభుత్వమే చేస్తున్నన్నట్లు ప్రజలకు తప్పుడు ప్రచారం చేస్తున్నారని కార్యకర్తలు దీన్ని తిప్పికొట్టాలని కోరారు. స్థానిక సమస్యలపై నాయకులు, కార్యకర్తలు ఎప్పటికప్పుడు పోరాటాలు చేయాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షులు విప్పర్ల హను మాన్, రాష్ట్ర ఓబీసీ మోర్చ నాయకులు గుండ్ల అంజనేయులు, సీబిఎఫ్ఎస్ సభ్యులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, సహ ఇంచార్జ్ కట్ట మధుసూధన్‌రెడ్డి, జిల్లా నాయకులు పల్లె మధుసూధన్‌గౌడ్, మున్సిపల్ ప్రధానకార్యదర్శి బొక్క రవీందర్‌రెడ్డి, నాయకులు పడిగెం వీరేశం, మోటె మధు, మాధవి, నర్సింహ్మరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ప్రజాగోస బిజెపి భరోసా సమావేశంలో మాట్లాడుతున్న వెల్లి శ్రీవర్ధన్‌రెడ్డి

## నిజాం పాలనను తలపిస్తున్న బీఆర్ఎస్ సర్కారు

**ప్రజాగోస బిజెపి భరోసాలో నెల్లీ శ్రీవర్ధన్ రెడ్డి**

**నందిగామ ఫిబ్రవరి26, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎక్కడ చూసిన, ఎక్కడ విన్న రైతు ఆత్మహత్యలు, మహిళలపై అత్యాచారాలు, హత్యలు వంటివి జరుగుతూ శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయని బిజెపి రాష్ట్ర నాయకులు, షాద్‌నగర్ నియోజకవర్గం ఇంచార్జీ నెల్లీ శ్రీవర్ధన్ రెడ్డి అన్నారు. ఆదివారం నందిగామ మండలం మేకగూడ గ్రామంలో ఎం.భానుప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన ప్రజాగోస-బిజెపి భరోసా శక్తి కేంద్రం కార్నర్ సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరై కార్యకర్తలనుద్దేశించి మాట్లాడారు...మనకు నీళ్లు, నిధులు, ఉద్యోగాలు వస్తాయనుకొని తెలంగాణ కోసం విద్యార్థులు ఆత్మబలిధానలు చేసుకున్నారని విచారం వెలిబుచ్చారు. గ్రామాల్లో సర్పంచ్‌లకు నిధులు లేక సర్పంచులు ఆత్మహత్యలు చేసుకుంటున్న దుస్థితి నెలకొందన్నారు. ఎన్నికల సమయంలో పేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్లు ,దళితులకు మూడుఎకరాల భూమి, ఇంటికో ఉద్యోగం ఇస్తానన్న హామీలు ఏది నేరవెర్చ లేదని అన్నారు. ఆర్టిసీ బస్ చార్జీలు నిత్యవసర వస్తు ధరలు ,కరంటు బిల్లులు పెంచి సామాన్యులపై మోయలేని భారం మోపారన్నారు. ప్రధాని నరేంద్రమోడి ఇస్తున్న ఆయుష్మాన్ భరత్, సుకన్య సమృద్ధి యోజన, సురక్ష బీమ, ఫసల్ భీమ వంటి పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు దేపల్లే అశోక్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు చేగు సుధాకరప్ప, బూత్ అధ్యక్షులు నర్సింహ్మ, సాయి ప్రకాశ, శ్రీను, పరుశరాం, సాయికుమార్, రవితేజ, శ్రీకాంత్, వంశీ పాల్గొన్నారు.

## తెలంగాణలో విచ్చల విడిగా బెల్టుదుకాణాలు

**బిజెపి రాష్ట్ర కార్యదర్శి మాధవి ఆరోపణ**



కార్యక్రమంలో మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర కార్యదర్శి మాధవి

**మేడ్చల్, ఫిబ్రవరి 26. ప్రభాతవార్త :** తెలంగాణ వస్తే ఇంటికొక ఉద్యోగమని చెప్పి గద్దెనెక్కిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గల్లీకొక బెల్టు దుకాణాన్ని ఏర్పాటు చేసి ప్రజలను మద్యానికి బానిస చేసిందని బిజెపి రాష్ట్ర కార్యదర్శి మాధవి అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటిలోని లక్ష్మీనగర్ శక్తి కేంద్రంలో ప్రజా గోస బిజెపి బరోసా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియామకాలు అని సాధించుకున్న తెలంగాణలో ఏది జరుగలేదని అన్నారు. ఉద్యోగాలు రాక, ఉపాధి కరువై అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతుంటే బెల్టు దుకాణాలు మాత్రం విచ్చలవిడిగా కొనసాగుతున్నాయన్నారు. ఉప ఎన్నిక వస్తేనే అభివృద్ధి జరిగే పరిస్థితి తెలంగాణలో ఏర్పడిందని, మేడ్చల్ ఎమ్మెల్యే అయిన మంత్రి మల్లారెడ్డి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తే ఇక్కడి ప్రాంత ప్రజలకు పథకాలు వస్తాయని, అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మేడ్చల్ అసెంబ్లీ కన్వీనర్ మోహన్‌రెడ్డి, కౌన్సిలర్లు సరస్వతి, హంసరాణి, కిసాన్‌మోర్చ జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణాగౌడ్, మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్, బూత్ అధ్యక్షులు అనిల్, నరేందర్, నాయకులు మహేష్, అర్జున్, నాగరాజు, కిషన్, శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## వీధి కుక్కల నివారణకు ప్రజలు సహకరించాలి

**చైర్మన్ కొండల్‌రెడ్డి**



దుకాణాదారులకు నోటీస్‌లు అందజేస్తున్న చైర్మన్ కొండల్‌రెడ్డి

**ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 26, ప్రభాత వార్త:** వ్యర్థ పదార్థాలను బహిరంగ ప్రదేశాల్లో పడవేయద్దని కోరుతూ ఆదివారం పోచారం మున్సిపల్ చైర్మన్ కొండల్ రెడ్డి ఆయా దుకాణాదారులకు నోటీసులు పంపిణీ చేశారు. వీధి కుక్కల నివారణకుగాను మాంసం, చికెన్, హోటల్ యాజమానులు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్ల నిర్వహకులు వ్యర్థ పదార్థాలను బహిరంగ ప్రదేశాల్లో పడవేయద్దని కోరారు. వ్యర్థాలు ఆరు బయట పడవేయడంతో కుక్కలకు ఆహారంగా మారడంతో పాటు తీవ్ర దుర్వాసన వెలువడుతుందని అన్నారు. కుక్కల నివారణలో భాగంగా ఆయా దుకాణదారులకు వ్యర్థ పదార్థాలను బయట వేయకుండా చెత్తబండిలోనే వేయాలని కోరుతూ నోటీసులు అందజేస్తున్నట్లు చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి తెలిపారు. వీధి కుక్కల నివారణకుగాను షాపు యాజమానులు సహకారం అందించాలని కోరారు. దుకాణాల నుండి వెలువడే వ్యర్థాలను ఆరు బయట వేయకుండా మున్సిపల్ చెత్త బండిలో వేయడం ద్వారా దుర్వాసన ముప్పు ఉండదని అన్నారు. పట్టణ పరిసరా ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ ఇంజినీర్ శివారెడ్డి, సూపర్‌వైజర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో దాగిఉన్న శక్తిని బయటికి తీసేందుకే పర్వతారోహణ

**బీసీ సంక్షేమశాఖ అధికారి ఉపేందర్**

**వికారాబాద్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** విద్యార్థుల్లో దాగి ఉన్న శక్తిని బయటికి వెలికి తీసేందుకు పర్వతారోహణ ఎంతగానో తోడ్పడుతుందని బీసీ సంక్షేమశాఖ జిల్లా అధికారి ఉపేందర్ తెలిపారు. జిల్లా వె ుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని కళాశాల వసతి గృహ వంద మంది విద్యార్థులను పర్వతారోహణ శిక్షణ కార్యక్రమం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లాలోని భువ నగిరి ఖిల్లా కు తీసుకువెళ్లడం జరిగిందని తెలిపారు. రెండు రోజులపాటు పర్వతారోహణ శిక్షణ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో పాటు వసతి గృహ సంక్షేమ అధికారులు పర్వతారోహణ చేసినట్లు పేర్కొన్నారు. మొదటి రోజు పర్వతారోహణ చేయడానికి విద్యార్థులు కొద్దిగా భయాందోళనకు గురికావడంతో సంబంధిత శాఖ అధికారులు పర్వతారోహణ చేసి విద్యార్థుల్లో ధైర్యాన్ని నింపడం జరిగిందని తెలిపారు. రెండవ రోజు ప్రతి విద్యార్థి పర్వతారోహణ ు అవలీలగా ఎక్కడం జరిగిందని తెలిపారు. పర్వతారోహణకు తగ్గట్లుగా విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు, పౌష్టికరమైన ఆహారం, వసతి కల్పించినట్లు పేర్కొన్నారు. ఈ విధమైన పర్వతారోహణ కార్యక్రమాన్ని చేపట్టినందుకు విద్యార్థినీ విద్యార్థుల యొక్క శక్తి సామర్థ్యాలు వెలికి తీయడానికి అ ుకూలంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు.



భువనగిరి ఖిల్లా వద్ద పర్వతారోహణలో పాల్గొన్న వికారాబాద్ జిల్లా విద్యార్థులు


బీరప్ప జాతరలో బోనాలు ఊరేగిస్తున్న దృశ్యం

## ఘనంగా బీరప్ప జాతర ఉత్సవాలు

**సంగారెడ్డి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** నాగల్‌గిద్ద మండలంలోని ముక్తాపూర్ గ్రామంలో బీరప్ప జాతర ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాలను పురస్కరించుకుని ఆదివారం గ్రామంలని బీరప్ప ఆలయం వరకు గ్రామాల్లోని తమ తమ ఇండ్ల నుంచి మహిళలు నిర్వహించిన భోనాల ఊరేగింపు నేత్రపర్వంగా కొనసాగింది. ఆలయానికి చేరుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు (అన్నదానం) నిర్వహించారు.

## చేనేత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి


మాట్లాడుతున్న సత్యనారాయణ

**సిద్దిపేట రూరల్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** స్వాతంత్ర్యం సిద్ధించి 70 ఏళ్లు గడిచినా చేనేత కార్మికులు దుర్భరమైన జీవితం గడుపుతున్నారని పద్మశాలి చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు సత్యనారాయణ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం నిర్వహించిన పద్మశాలి చేనేత కార్మిక సంఘం ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాటాడారు. రోజు వారి కూలీ చేస్తూ జీవనం గడుపుతున్న చేనేత కార్మికులకు ప్రభుత్వం అంత్యోదయకార్డులు మంజూరు చేయాలన్నారు. చేనేత కార్మికులకు బ్యాంకుల ద్వారా రుణాలు అందించి ఆర్థికాభివృద్ధికి సహకరించాలన్నారు. జిల్లా కేంద్రంలో మగ్గం నేస్తున్న చేనేత కార్మికుడి విగ్రహం ఏర్పాటుకు మంత్రి హరీష్‌రావుతోపాటు ప్రజాప్రతినిధులు సహకరించాల న్నారు. అర్హులైన చేనేత కార్మికులకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు మంజూరు చేయాలన్నారు. చేనేతకార్మికుల డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరిం చాలన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు గడ్డం రాజు, దూస వేణు, చిన్నరాం బాల్‌నర్సయ్య, వెంకటేశం, పేర్ల భాస్కర్, నర్సింలు పాల్గొన్నారు.

## ఘనంగా మల్లన్న జాతర ఉత్సవాలు


మల్లన్న జాతరలో పాల్గొన్న మదన్‌రెడ్డి, సునీతాలక్ష్మారెడ్డి

**సంగారెడ్డి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** హత్నూర మండలం సిరిరపురం గ్రామంలో ఆదివారం జరిగిన మల్లన్న జాతర ఉత్సవంలో స్థానిక శాసన సభ్యులు మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వి.సునితాలక్ష్మారెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. నిర్వాహకులు ముఖ్య అతిథులను సంప్రదాయం ప్రకారం అహ్వానించి, ప్రసాదాలను అందజేవారు. కార్యాక్రమంలో బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు,నాయకులు,కార్యాకర్తలు పాల్గొ న్నారు.

## రాచన్నస్వామిని దర్శించుకున్న టిపిసిసి నేత


బడంపేటలో రాచన్నస్వామిని దర్శించుకుంటున్న టిపిసిసినేత నరోత్తం

**జహీరాబాద్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** కోహీర్ మండలంలోని బడంపేట గ్రామంలో కొలువున్న శ్రీరాచన్నస్వామి, భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వార్లను ఆదివారం టిపిసిసి నేత వై నరోత్తం దర్శించుకున్నారు. ఆలయంలో జాతర ఉత్సవాలు కొనసాగుతున్నాయి. జాతరను పురస్కరించుకుని ఆలయానికి చేరుకున్న నరోత్తంను ఆలయ మర్యాదలతో స్వాగతం పలుకగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పి నాగిశెట్టి, నాయకులు దయానంద్ పాటిల్, సుధాకర్, రాజన్న, శ్రీపాల్, కేటేశ్వర్, రాచన్న, జైపాల్ చెంగల్, రమేష్, పాండు పాల్గొన్నారు.

**బిజెపి నేత...**


రాచన్నస్వామిని దర్శించుకుంటున్న రామచందర్ రాజనర్సింహా

**జహీరాబాద్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** కోహీర్ మండలం బడంపేట గ్రామంలోని శ్రీరాచన్నస్వామి జాతర మహోత్సవాల్లో భారతీయ జనతా పార్టీ నాయకులు రామచందర్ రాజనర్సింహా దంపతులు దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఆదివారం ఆలయానికి చేరుకున్న రామచందర్‌ను ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలుకగా ఆలయంలో స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి అర్చకులు మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు జగన్, జనార్ధన్‌రెడ్డి, మల్లికార్జున్‌పాటిల్, శ్రీనివాస్‌గౌడ్, వీరారెడ్డి, పరమేష్, అనిల్ రాథోడ్, శ్రీకాంత్, రమేష్, దశరథ్ పాల్గొన్నారు.

## 12వ తేదీ నుంచి గుండ్లపల్లిలో పెద్దమ్మ తల్లి ఉత్సవాలు

**శివ్వంపేట, ఫిబ్రవరి26 ప్రభాతవార్త:**

మండల పరిధిలోని గుండ్లపల్లి గ్రామ శివారులో వెలసిన పెద్దమ్మ తల్లి ఉత్సవాలు మార్చి 12, 13వ 14వ తేదీల్లో జరుగనున్నాయి. ప్రతి సంవత్సరం విధంగానే ఈ సంవత్సరం పెద్దమ్మ తల్లి కళ్యాణోత్సవంతోపాటు తదితర కార్యక్రమాలు విజయవంతం చేయాలని గుండ్లపల్లి గ్రామానికి చెందని ముదిరాజ్ సంఘం ఏర్పాట్లు చేపడుతుంది. 12న గణపతి పూజ, పుణ్యవచనం, అభిషేకం, హోమం, కళ్యాణోత్సవం, సాముహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు, ఒడి బియ్యం సమర్పన, 13న బోనాలు, తొట్టెల ఊరేగింపు, 14న పెద్దమ్మ తల్లి దేవాలయం పరిసరాల్లో బండ్ల ఊరేగింపుతో పాటు గావు రంగాలు వంటి కార్యక్రమాలు జరుగనున్నాయి. ఈ ఉత్సవాలకు వివిధ ప్రాంతాల నుండి పెద్దఎత్తున పెద్దమ్మ తల్లిని దర్శించుకోవడానికి వస్తుంటారు. దేవాలయంలోని దేవతలతో పాటు దేవాలయాన్ని కూడా సుందరంగా ముస్తాబు చేయడం జరిగింది.


న్యాల్‌కల్ మండలం నుంచి సంగారెడ్డికి వెళుతున్న ప్రజలు, నాయకులు


పుల్కల్ నుంచి సంగారెడ్డికి తరలివెళుతున్న కురుమ సంఘం నాయకులు


హత్నూర మండలం నుంచి సంగారెడ్డికి తరలివెళుతున్న నాయకులు


చౌటకూరుం నుంచి సంగారెడ్డికి తరలివెళుతున్న కురుమల నాయకులు

# దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణకు తరలిన నేతలు

**న్యాల్‌కల్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:**

కురుమలఆరాధ్యదైవం దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణకు సంగారెడ్డి పట్టణానికి ఆదివారం కురుమలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన కురుమలు ఆదివారం ఉదయం మండలంలోని మల్గి,చినిగేపల్లి, అత్నూర్, డప్పూర్, గుంజోటి తదితర గ్రామాల కురుమలు మండల కేంద్రమైన న్యాల్‌కల్‌కు చేరుకుని అందరు కలిసి దొడ్డి కొమురయ్యకు అనుకూలంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్న వాహనాల్లో తరలివెళ్లారు.


నర్సాపూర్‌లో బారీ ర్యాలీ నిర్వహిస్తున్న కురుమ సంఘం నాయకులు తదితరులు

**పుల్కల్ నుంచి...**

**పుల్కల్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:**

సంగారెడ్డిలో ఆదివారం దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణకు మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన కురుమలు సంఘం మండల అధ్యక్షులు రమేష్ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. దొడ్డి కొమురయ్యను స్మరిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ సంగారెడ్డికి తరలివెళ్లారు. సంగారెడ్డికి వెళ్లిన వారిలో పుల్కల్ మండల కురుమ సంఘం యువత అధ్యక్షులు రవీందర్, అందోల్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు మోహన్, ప్రధాన కార్యదర్శి నవీన్, మండల ఉపాధ్యక్షులు రాజు, నాయకులు బాలరాజ్, మల్లేశం, సంగమేష్, బీరన్న, రాజేందర్, గోపాల్, ఆయా గ్రామాల సంఘం అధ్యక్షులు, బాధ్యులు ఉన్నారు.

**చౌటుకూరు నుంచి...**

**చౌటకూరు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో ఆదివారం జరిగిన దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణ కార్యక్రమానికి మండలంలోని ఆయా గ్రామాల నుంచి కురుమలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. మండల కురుమ సంఘం నాయకులు కొల్కూరి రవి ఆధ్వర్యంలో ఆయా గ్రామాల కురుమలు ర్యాలీగా ఒక చోటకు చేరుకుని అక్కడి నుంచి బైక్ ర్యాలీతో సంగారెడ్డికి పయనమయ్యారు. కార్యక్రమంలో టి మల్లేశం, భూమయ్య, కిష్టయ్య, నగేష్, భాస్కర్ పాల్గొన్నారు.

**హత్నూర మండలం నుంచి...**

**సంగారెడ్డి, ఫిబ్రవరి 26,ప్రభాతవార్త:**

సంగారెడ్డిలో ఆదివారం నిర్వహించిన దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణకు హత్నూర మండలంలోని హత్నూర, నవాబుపేట,బడంపేట,కొన్యాల, చీక్‌మాద్దూర్,కాసాల, రెడ్డిఖనాపూర్,సికింద్లాపూర్,గుండ్లమాచనూర్, లింగాపూర్ గ్రామల కురుమ సంఘం నాయకులు, సభ్యులు అధిక సంఖ్యలో తరలివెళ్ళారు. వివిద గ్రామాల నుండి వాహనాలలో దౌల్తాబాద్ చౌరస్తాలోని తెలంగాణ తల్లి విగ్రహంవరకు చేరుకొని, కురుమ సంఘం సభ్యులు అటు నుండి సంగారెడ్డికి తరలివెళ్లారు.కార్యాక్రమంలో మండల కురుమ సంఘం నాయకులు వెంకటపురం మల్లేశం, శ్రీశైలం,హరిబాబు,నాగేష్,బడంపేట మల్లేశం,కొన్యాల మల్లేశం,రవి,చంద్రయ్య,బాలప్ప పాల్గొన్నారు.

**నర్సాపూర్ నుంచి...**

**నర్సాపూర్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:**

కురుమ సంఘం నాయకులు ఆదివారం నర్సాపూర్ నుండి సంగారెడ్డికి అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. సంగారెడ్డిలో దొడ్డి కొమరయ్య విగ్రహావిష్కరణకు, కురుమ సంఘం నూతన భవన నిర్మాణానికి భూమి పూజ కోసం కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు మల్లేషం కురుమ అధ్వర్యంలో భారీగా తరలి వెళ్లారు ఈ సందర్భంగా ముందుగా నర్సాపూర్ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు సార మల్లేషం కురుమ తో పాటు శ్రీశైలం, నవీన్ సత్యనారాయణ, మాణిక్యం, రాములు పాల్గొన్నారు.


కరాట విజేతలకు బహుమతుల ప్రదానం చేసిన మదన్‌రెడ్డి, సునీతారెడ్డి

## ఆత్మరక్షణకు కరాటే దోహదం

### ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి

**నర్సాపూర్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** విద్యార్థిని విద్యార్థులకు కుంగ్ ఫూ కరాటే విద్య ఎంతో దోహదపడుతుందని ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమీషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నర్సాపూర్‌లోని సాయికృష్ణ గార్డెన్‌లోఉమ్మడి మెదక్ జిల్లా స్థాయిలో నేషనల్ కుంగ్ ఫూ కరాటే చాంపియన్ టోర్నమెంట్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలు షావోలిన్ డ్రాగన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ సౌజన్యంతో కుంగ్ మాస్టర్స్ టోర్నమెంట్ ఆర్గనైజర్స్ నూనె స్వామి, నూనె రాంచందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలకు ముఖ్య అతితులుగా ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళ కమీషన్ చైర్ పర్సన్ సునీతారెడ్డి హాజరయ్యారు. పోటీలలో గెలుపొందిన విజేతలకు ముఖ్య అతిథుల బహుమతులు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కుంగ్‌పూ కరాటేతో ఆత్మరక్షణకు దోహదపడుతుందన్నారు. ఈ సందర్భంగా వారిని ఆర్గనైజర్స్ నూనె స్వామి, నూనె రాంచందర్ శాలూవాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు అశోక్‌గౌడ్, పైడి శ్రీధర్‌గుప్త, పిఏసిఎస్ చైర్మన్ రాజుయాదవ్, ఏఎంసి వైస్ చైర్మన్ హబీబ్‌ఖాన్, పట్టణ అధ్యక్షులు బిక్షపతి, సిని హీరో రవికుమార్, డాక్టర్ విజయకుమార్, నాయకులు సత్యంగౌడ్, సూరారం నర్సింలు, సాగర్, శ్రీనివాస్‌రెడ్డి, పట్లోరి వెంకటేశ్ రాకేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

## నారాయణపూర్‌లో ఉచిత వైద్యశిబిరం విజయవంతం

నర్సాపూర్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త: మండల పరిధిలోని నారాయణపూర్ గ్రామంలో ఆదివారం సర్పంచ్ మహ్మద్ ఇస్రత్ షాతీమా అబుబాయ్ అధ్వర్యంలో కొంపల్లి సుచిత్రలోని ఐఆర్ఏ ఆసుపత్రి సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా ఐఆర్ఏ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ యెల్లు నిఖిల్‌రెడ్డి, డాక్టర్ శృతి ప్రజలకు వైద్య పరీక్షలను నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అలాగే నారాయణపూర్‌లో నిర్వహించిన ఉచిత వైద్యశిరం విజయవంతంగా ముగిసింది, ఈసందర్భంగా వైద్యులను సర్పంచ్ మహ్మద్ ఇస్రత్ పాతీమా అబుబాయ్ శాలూవాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దుర్గాగౌడ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు


ఛలో ఇందిరా పార్క్ పోస్టర్ ఆవిష్కరణ చేస్తున్న సిఐటియు నాయకులు

## ఛలో ఇందిరా పార్క్ పోస్టర్ ఆవిష్కరణ

**నర్సాపూర్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని సిఐటియు అధ్వర్యంలో చేపట్టిన పాదయాత్ర ఈనెల 28 మంగళవారం ఇందిరాపార్క్ వద్ద ముగింపు క్యార్రమం ఉంటుందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు తెలిపారు. ఈసందర్భంగా చలో ఇందిరా పార్క్ కార్యక్రమం పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈసందర్బంగా కడారి నాగరాజు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పరిపాలనలో కార్మికులు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారని మండిపడ్డారు కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కేంద్ర బిజెపి ప్రభుత్వం రద్దు చేసి4 లేబర్ కోడ్ లుగా మార్చిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకోచ్చిన ఈ 4 లేబర్ కోడ్ లను రద్దు చేసి, కనీస వేతనాలు 26 వేలు నిర్ణయించాలని,ఆ లోపు మున్సిపల్ కార్మికులకు ఇస్తున్నట్లుగా గ్రామ పంచాయతీఈ కార్మికులకు కూడ వేతనాలు పెంచి జివో నెంబర్ 60 ప్రకారం చెల్లించాలని మల్టి పర్పస్ విదానాన్ని రద్దు చేయాలని పిబ్రవరి 12 నుండి 28 వరకు పాదయాత్ర నిర్వహిస్తు 28 మధ్యాహ్నం 2 గంటలకు ఇందిరా పార్క్ వద్ద ముగింపు సభ ఉంటుందని తెలిపారు. ఈసభకు గ్రామ పంచాయతీ కార్మకులు అధిక సంఖ్యలో తరలి వచ్చి జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలోమమేశ్, చంద్రయ్య, పోచయ్య, రమేశ్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రీతి ఆరోగ్య స్థితిని తెలుసుకున్న టీ బేస్ నేతలు

జహీరాబాద్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త: హైద్రాబాద్‌లోని నీమ్స్‌లో చికిత్స అందుకుంటున్న రాదావత్ ప్రీతి నాయక్ ఆరోగ్య పరిస్థితిని టీ బేస్ నాయకులు వైద్యులను అడగితెలుసుకున్నారు. టీ బేస్ నాయకులు హైద్రాబాద్‌లోని నీమ్స్‌కు చేరుకుని ప్రీతి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రతి ఆరోగ్య పరిస్థితిపై వాకాబు చేశారు. కార్యక్రమంలో టీ బేస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తులసీరామ్ రాథోడ్, సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అర్జున్ చౌహాన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు చంద్రు రాథోడ్, దేవి సింగ్ రాథోడ్, జహీరాబాద్ డివిజన్ అధ్యక్షులు తుకారాం చౌహాన్, ప్రధాన కార్యదర్శి హన్మంతుపవార్, గౌరవ అధ్యక్షులు హీరు రాథోడ్, హీరా లాల్ పవార్, నర్సింలు, లైవ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజ్‌కుమార్ జాదవ్‌లు ఉన్నారు.

# శ్రీరేణుక ఎల్లమ్మ ఆలయ అభివృద్ధికి కృషి : ఎమ్మెల్సీ

**కౌడిపల్లి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన కౌడిపల్లి గ్రామ 765డి జాతీయ ప్రధాన రహదారికి అనుకుని ఉన్న నేటి వరకు ఏలాంటి పెద్ద ఆలయాలు లేకుండా గ్రామం బోసి పోగా కౌడిపల్లి గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా శ్రీ రేణుక యేల్లమ్మ ఆలయం నిర్మించి, భక్తి భావన నింపినందుకు హర్షణీయంగా ఉందని మెడ్చల్, రంగారెడ్డి జిల్లాల బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు పేర్కోన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు జాతీయ హై వే రోడ్డుకు దగ్గరలో ఉన్న శ్రీ రేణుక యేల్లమ్మ ఆలయాభివృద్ధికి కృషి చేస్తానని ఆయన హామి ఇచ్చారు. కౌడిపల్లి శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద స్త్రీలకు మల మూత్రశాలలు లేకపోవడం, పురుషులకు ఎలాంటి మలమూత్రశాలలు లేకపోగా, ప్రతి మంగళ వారం భక్తులకు నిత్యాన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఆలయ వార్షికోత్సవంనాటికి స్థానిక ఎమ్మెల్యే చిలుము మదన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరీ చేయించి ఇస్తాని హామి ఇచ్చినట్లు ఆయన తెలిపారు. పఠాన్‌చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి సైతం ఆలయాన్ని పరిశీలించి, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి చేతుల మీదుగా నిధులు ఇప్పించి తీరుతానని ఆయన హామి ఇచ్చారు. కౌడిపల్లి స్వగ్రామ నివాసి, నేడు ఇస్నాపూర్ పరిశ్రమల శివారుల్లో నివసించిన గిర్ధవారీ వెంకన్న కుమారుడు, మంజీరా పాఠశాల యజమాని జగన్ తన గ్రామంలో గుర్తింపు పొందేవిధంగా నిర్మించిన శ్రీరేణుక ఎల్లమ్మ ఆలయ అభివృద్ధికి తప్పకుండా కృషిచేసితీరుతానని ఆయన హామీ ఇచ్చారు. చిన్ననాటి మిత్రుడు, గ్రామ వాస్తవ్యులు, అమెరికా నివాసి డాక్టర్ రాందాసుపల్లి పాండరి యాదవ్ చేతుల మీదుగా నగదూ ఇప్పించి తీరుతానని గౌడన్నల సమక్షంలో చరవాణి (మెబైల్ ఫోన్) ద్వారా మాట్లాడి శ్రీ రేణుయేల్లమ్మ ఆలయా అభివృద్ధికి నగదు లేదా షేడ్ నిర్మాణంకు ఉపయోగ పడే వేరేది ఏదైనా విధంగా నగదు విరాళంగా ఇవ్వాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరేణుక ఎల్లమ్మ ఆలయ కమిటీ సభ్యులు చంద్రం క్రిష్ణా గౌడ్, మాజీ అధ్యక్షులు పెంటాగౌడ్, ఎం.పుండరీక గౌడ్, పొన్నం మనోహర్‌గౌడ్, ఓ.లక్ష్మినారాయణ గౌడ్, ఓ.రమేష్‌గౌడ్, చిన్నగౌడ్, చంద్రం కిషోర్ గౌడ్, దశరథ్‌గౌడ్, చంద్రం గణేష్‌గౌడ్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు

## ఎమ్మెల్యే సహకారంతో గ్రామాలు అభివృద్ధి

**పుల్కల్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** అందోల్ శాసన సభ్యులు చంటి క్రాంతి కిరణ్ సహాయ సహకారాలతో మండలంలోని ఆయా గ్రామాల్లో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మాచర్ల విజయకుమార్ అన్నారు. ఆదివారం మండలంలోని ముద్దాయిపేట గ్రామంలో 10 లక్షల రూపాయలతో మురుగుకాల్వ నిర్మాణం పనులను విజయకుమార్ ప్రారంభించారు. మండలంలోని ముద్దాయిపేట, రాయిపాడ్, లక్ష్మీసాగర్, లాల్‌సింగ్ నాయక్ తండా గ్రామాలకు చెందిన బాధిత కుటుంబసభ్యులకు ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ సూచనల మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశామని విజయకుమార్ వివరించారు.

## బాధిత కుటుంబానికి ఎల్‌ఓసి అందచేత

**పుల్కల్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** మండలంలోని రాయిపహాడ్ గ్రామానికిచెందిన కుమ్మరి శ్రీను అనారోగ్యంలో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కు మంజూరు అయ్యేలా చేశారు. కుమ్మరి శ్రీనుకు మంజూరైన 15వేల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందోల్ ఎమ్మెల్యే సూచన మేరకు మండల బిఆర్ఎస్ అధ్యక్షులు మాచర్ల విజయ్‌కుమార్, రాయిపహాడ్ బిఆర్ఎస్ గ్రామ కమిటి అధ్యక్షులు మేతరి రాజులు అందించారు.

## ప్రతి కార్మికుడు లేబరు కార్డు కలిగి ఉండాలి

**చిన్నకోడూరు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** మండలపరిధిలోని రామంచ గ్రామానికి చెందిన భవన నిర్మాణ కార్మికులు పిట్ల రంగయ్య ఇటీవల మృతి చెందారు. అదివారం చిన్నకోడూరు మండల భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్వర్యంలో బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.10 వేల అర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు చెరుకు నారాయణ మాట్లాడుతూ ప్రతి కార్మికుడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కల్పిస్తున్న బీమా పథకంలో చేరాలన్నారు. లేబర్ కార్డు ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలన్నారు. 19 గ్రామాల అధ్యక్షులు, మండల కమిటీ సభ్యులు ఇట్టబొయిన రవి, పోతరాజు రమేష్, మాంకాళి ఎల్లం, రాజయ్య, రమేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రీతి కుటుంబానికి న్యాయం జరగాలి

**జహీరాబాద్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** ర్యాగింగ్ మూలంగా చిత్ర హింసలకు గురై నీమ్స్ ఆస్పత్రిలో చికిత్సలు అందుకుంటున్న ప్రీతి కుటుంబానికి ప్రభుత్వం న్యాయంచేయాలని టీబేస్ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని హౌజింగ్ బోర్డు కాలనీలో నిర్వహించిన సమావేశంలో టీబేస్ రాష్ట్ర అధ్యక్షులు పిపి రాథోడ్, ప్రధాన కార్యదర్శి తులసిరామ్ రాథోడ్, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మంజ్యానాయక్, ప్రధాన కార్యదర్శి అర్జున్ చౌహాన్, జిల్లా గౌరవ అధ్యక్షులు దేవి సింగ్ చౌహాన్‌తో పాటు జహీరాబాద్ డివిజన్ అధ్యక్షులు తుకారాం చౌహాన్, ప్రధాన కార్యదర్శి హన్మంతు పవార్, గౌరవ అధ్యక్షులు హీరు రాథోడ్, రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ బానోత్, కాశీనాథ్ రాథోడ్, గోవర్ధన్ రాథోడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు చంద్రు రాథోడ్, హీరాలాల్ చౌహాన్, నారాయణఖేడ్ అధ్యక్షులు పోమ్యా నాయక్, ప్రధాన కార్యదర్శి ఎల్‌బి నాయక్, సంగారెడ్డి డివిజన్ అధ్యక్షులు రఘ్యు నాయక్, ప్రధాన కార్యదర్శి రంజిత్ నాయక్, టీబేస్ నాయకులు నర్సింగ్, శ్రీనివాస్ రాథోడ్, ఈశ్వర్, తావురు, వినోద్, దల్‌సింగ్, రామ్‌దాస్, హీరా లాల్ పవార్, లింబాజి, మెదక్ జిల్లా జిల్లా మాజీ అధ్యక్షులు పెంట్యనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ సిబ్బందికి దుస్తులు పంపిణీ

**పెద్దశంకరంపేట, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** పెద్దశంకరంపేట గ్రామ పంచాయతీ సిబ్బందికి బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మురళీ పంతులు దుస్తులు పంపిణీ చేశారు. బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మురళీ పంతులు తనయుడు వంశీ వివాహం సందర్భంగా మురళీ చంద్ర దంపతులు స్వగృహంలో పెద్దశంకరంపేట గ్రామ పంచాయితీ సిబ్బందికి ఆదివారం నూతన వస్త్రాలను అందజేశారు. గ్రామ పంచాయితీ సిబ్బంది నూతన వధూవరులను శాభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తునికి నల్ల పోచమ్మ సేవలో పాల్గొన్న ఎంపీపీ


తునికి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎంపీపీ కల్లూరి హరికృష్ణ

**శివ్వంపేట, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** కౌడిపల్లి మండల పరిధిలోని తునికి నల్లపోచమ్మ దేవాలయాన్ని దర్శించుకున్న జిల్లా ఎంపీపీల ఫోరం అధ్యక్షులు, శివ్వంపేట మండల పరిషత్ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ తన బృందంతో కలిసి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందు తునికి నల్లపోచమ్మ దేవాలయం పాలకమండలి హరికృష్ణకు ఘనంగా స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకున్న అనంతరం ఎంపీపీ హరికృష్ణ మీడియాతో మాట్లాడుతూ అమ్మవారిని దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట హత్నూర మండల ఎంపీపీ అధ్యక్షులు నర్సింలు, శివ్వంపేట మాజీ సర్పంచి పులి మామిడి స్రవంతి నవీన్‌గుప్త, భీమ్లా తండా సర్పంచి చెన్నానాయక్, వారాల గణేష్, కొడకంచి రవీందర్‌గౌడ్, మీనాజీపేట కుమార్, ఇసారపు శ్రీనివాస్‌గౌడ్, వజ్జ నాగేష్, వర్రె శ్రీనివాస్ యాదవ్, హరిజా నాయక్, కాముని నాగేష్, లష్కరి నర్సింలు, సరిగారి నారాయణ తదితరులు ఉన్నారు.

## ఘనంగా బీరప్ప జాతర

**కొల్చారం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఏటిగడ్డ మాందాపూర్‌లో బీరప్ప జాతర ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. గొల్ల కుర్మల ఆధ్వర్యంలో గ్రామంలోని పురవీధుల గుండా డోలు చప్పుళ్ల మధ్య పోతరాజుల విన్యాసాలతో గంగకు వెళ్లారు. అనంతరం నేడు బీరప్ప కళ్యాణం, అన్నదానం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి విష్ణువర్ధన్‌రెడ్డి, గొల్ల కుర్మలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## రాయ్‌పూర్ ప్లీనరీలో కాంగ్రెస్ నేతలు


ప్లీనరీ సమావేశంలో పాల్గొన్న టీపీసీసీ ప్రతినిధి బాలకృష్ణ

**మెదక్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** కాంగ్రెస్ నేతలు ఛత్తీస్‌ఘడ్ రాజధాని రాయ్‌పూర్‌కు రెండు రోజుల క్రితమే చేరారు. రాష్ట్రానికి చెందిన ఏఐసీసీ, పీసీసీ ప్రతినిధులు రాయ్‌పూర్‌లో రెండు రోజుల పాటు జరిగిన ప్లీనరీ సమావేశాలకు హాజరయ్యారు. మెదక్ అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన తెలంగాణ పీసీసీ ప్రతినిధి మ్యాడం బాలకృష్ణ ప్లీనరీ సమావేశాల్లో పాల్గొన్నారు.

## రాయిపల్లి మాజీ సర్పంచ్ మృతి

**సంగారెడ్డి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** మనూర్ మండలంలోని రాయిపల్లి గ్రామ మాజీ సర్పంచ్, బిఆర్ఎస్ నాయకులు తాజుద్దీన్ ఆదివారం గుండెపోటులో తిరిగిరాని లోకాలకు చేరిపోయారు. తాజుద్దీన్ మృతి చెందినట్లు తెలుసుకున్న నారాయణఖేడ్ శాసన సభ్యులు మహారెడ్డి భూపాల్‌రెడ్డి హైద్రాబాద్‌లోని తాజుద్దీన్ నివాసానికి వెళ్లి పార్థీవ దేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు సానుబూతి ప్రకటరించారు. తాజుద్దీన్ అంత్క్రీయలు ఆదివారం సాయంత్రం మండలంలోని రాయిపల్లి గ్రామంలో కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, ఆయా పార్టీల నాయకుల కన్నీటి వీడ్కోలు పలికారు. తాజుద్దీన్ సర్పంచ్‌గా గ్రామానికి చేసిన సేవలను ఈ సందర్భంగా పలువురు గుర్తు చేసుకున్నారు.

## తెలంగాణ అమరుడు లక్ష్మణ్‌కు నివాళులు

**జహీరాబాద్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణ త్యాగం చేసిన లక్ష్మణ్‌యాదవ్‌కు నాయకులు ఘనంగా నివాళులర్పించారు. మండలంలోని హోతి(బి) గ్రామానికి చెందిన లక్ష్మణ్‌యాదవ్ 13వ వర్ధంతిని పురస్కరించుని లక్ష్మణ్ సమాది వద్ద పూష్పగుచ్ఛాలు ఉంచి ఆయా పార్టీల నాయకులు వేర్వేరుగా నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు యంజి రాములు యాదవ్, మాజీ కౌన్సిలర్ రామారావు, కిరణ్, తెలంగాణ జన సమితి తాలుకా కన్వీనర్ మొగుడంపల్లి ఆశప్ప, పోతిని సర్పంచ్ రాజు, సామాజిక నాయకులు డాక్టర్ పెద్ద గొల్ల నారాయణ, పట్టణ మాజీ అధ్యక్షులు యండి యాకూబ్ పాల్గొన్నారు.



పాదయాత్రకు తరలివెళ్తున్న పారిశుధ్య కార్మికులు

## కొనసాగుతున్న పారిశుధ్య కార్మికుల పాదయాత్ర

**తలకొండపల్లి ఫిబ్రవరి26,ప్రభాతవార్త:** గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు గుమ్మడి కురుమయ్య డిమాండ్ చేశారు.తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లాలో కొనసాగుతున్న పాదయాత్రకు తలకొండపల్లి మండలం నుంచి పారిశుధ్య కార్మికులు తరలివెళ్లారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....పారిశుధ్య కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం ప్రతి కార్మికునికి రూ.15,600వేలు ,కారోబార్ బిల్ కలెక్టరు కు రూ.19,వేల ఐదు వందలు ,కంప్యూటర్ ఆపరేటర్లకు రూ.22వేల 750ల వేతనాలు ఇవ్వాలని ,జీవో నెంబర్ 51 సవరించి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని ఎత్తివేయాలని అదే విధంగా గ్రామాల పరిశుభ్రతలో ప్రముఖ పాత్ర వహిస్తున్న పారిశుధ్య కార్మికులకు మొదటి ప్రాముఖ్యతగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని, ఇండ్ల స్థలం ఉండి ఇండ్లు లేని వారికి తక్షణమే ఐదు లక్షలు మంజూరు చేయాలని పేర్కొన్నారు.ఈ పాదయాత్రలో మండల అధ్యక్షురాలు బి.యాదమ్మ,మండల కో కన్వీనర్ రవనీల,మండల కమిటీ సభ్యులు యాదయ్య,పాండు,పారిశుధ్య కార్మికులు రాములమ్మ,రామచంద్రి, రాములు,మైసయ్య,పోచమ్మ,అంజయ్య,జంగమ్మ,కురుపయ్య,నరసింహ,తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

**మేడ్చల్, ఫిబ్రవరి 26. ప్రభాతవార్త :** సైబర్ నేరాల పట్ల యువత అప్రమత్తంగా ఉండి సమాజంలోని ప్రజలు సైబర్ నేరాలకు మోసపోకుండా అవగాహన కల్పించాలని మేడ్చల్ పోలీసులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. మేడ్చల్ పట్టణంలోని ఓ ప్రైవేట్ బాలుర వసతి గృహంలో బీ టెక్ విద్యార్థులతో ఆదివారం మేడ్చల్ పోలీసులు సమావేశం ఏర్పాటు వివిద సైబర్ నేరాల గురించి వివరించారు. అదే విదంగా వాహనాలు నడిపే విద్యార్థులకు డ్రైవింగ్ లైసెన్, వాహన ఇన్సూరెన్స్ ఉండాలని, ట్రిబుల్ రైడింగ్ చేయరాదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉర్సే షరీఫ్ దర్గా అభివృద్ధికి కృషి చేస్తా

**ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి**



మేడికొండ ఉర్సే షరీఫ్‌దర్గాలో ప్రార్థనలు చేస్తున్న ఎమ్మెల్యే మహేష్‌రెడి,జడ్పీటీసి మేఘమాల,సర్పంచ్ అనంతరెడ్డి

**పూడూరు,ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** ఉర్సే షరీఫ్ దర్గ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి పేర్కొన్నారు.పూడూరు మండలం పరిధిలోని మేడికొండ గ్రామంలో జరుగుతున్న ఉర్సే షరీఫ్ హజ్రత్ సయ్యద్ నూరోద్దీన్ సాతో షహీద్ సాహబ్ ఖిల్లా రహ్మోతుల్లా అలై ఉరుసు ఉత్సవాల్లో భాగంగా మూడవరోజు ఆదివారం ,మండల సర్పంచుల సంఘం అద్యక్షుడు,స్థానిక సర్పంచ్ అనంతరెడ్డిలతో కలిసి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జరిగే ఉరుసు ఉత్సవాలకు భక్తులు భారీ ఎత్తున హాజరవుతున్నందున మంచినీటి సౌకర్యాన్ని కల్పించేందుకు దర్గా ఆవరణలో మంచినీటి,మరుగుదొడ్లను కల్పించేందుకు కృషిచేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా జరిగిన ఉరుసు కార్యక్రమంలో భాగంగా భక్తులు కందుర్లు,అన్నదాన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.ఉరుసు నిర్వాహణ కమిటీ అద్వర్యంలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని ఉర్సే షరీఫ్ హజ్రత్ సయ్యద్ నూరోద్దీన్ సాతో షహీద్ సాహబ్ ఖిల్లా రహ్మోతుల్లా అలై దర్గకు దట్టీలు కప్పి,పుష్పాలంకరణ చేసిన అనంతరం ఫాత్యా ఇచ్చి ముస్లీం మతగురువులతో ప్రార్థనలు చేశారు.అదేవిధంగా శుక్రవారం నందల్ శనివారం రోజున దీపారాధన.కవ్వాలి,అన్నదానం, ఆదివారం మీదున్నబీ,సలాం కార్యక్రమాలు జరిగాయి.వికారాబాద్,పూడూరు, పరిగి,షాబాద్,కొందుర్గు,చౌదరిగూడెం తదితర మండలాలనుండి భక్తులు భారీఎత్తున పాల్గొని తమ మ్రొక్కులను తీర్చుకున్నారు. పరిగి మార్కెట్ కమిటి మాజీ అద్యక్షులు అజారుద్దీన్, పిఎసిఎస్ మాజీ అదక్షుడు నర్సింహ్మారెడ్డి,సర్పంచ్ బుచ్చన్న యాదవ్, మండల స.హ చట్టం కన్వీనర్ ఎ వెంకటయ్య, నాయకులు టి రాజేందర్,జంగయ్య, వినయ్‌రెడ్డి పాల్గొన్నారు.

## పార్లమెంటులో బిజెపి ప్రభుత్వం బిసి బిల్లు పెట్టాలి

**-తాలుక బిసి సంఘం అధ్యక్షులు బస్వరాజ్**



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

**కొడంగల్,ఫిబ్రవరి26,ప్రభావార్త :** పార్లమెంట్‌లో బిజేపి ప్రభుత్వం బిసి బిల్లు పెట్టడానికి ఉన్న ఇబ్బంది ఏంటి అని కొడంగల్ బిసి సంఘం తాలుక అధ్యక్షులు మన్నె బస్వరాజ్ యాదవ్, చంద్రశేఖరగౌడ్ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్య సభ సభ్యులు ఆర్ కృష్ణయ్య అధ్వర్యంలో బిసిలకు చట్టసభలలో రిజర్వేషన్లు జనాభా దామాషా ప్రకారం బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని,కేంద్రప్రభుత్వంలో ప్రత్యేకంగా బిసి మంత్రిత్వశాఖను ఏర్పాటు చేయాలని మండల కమీషన్ రిజర్వేషన్లు పూర్తిగా అమలు చేయాలని పోరాటం చేస్తున్న కేంద్రప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడాలేదని విమర్శించారు.2శాతం ఉన్న ఈ బిసిలకు 10శాతం రిజర్వేషన్లు అమలు చేయడం ఎంత సమంజసం అని కేంద్రాన్ని నిలదీశారు.వెనుకబడిన అగ్రవర్ణాలు తమకు రిజర్వేషన్లు కావాలని ఎనాడు పోరాటం చేయలేదని,అలాంటి వారికి కూడా రిజర్వేషన్లు అమలు చేశారన్నారు.బిజి సంఘం నాయకులు సేరి వెంకటపురం మాదవులు, తదితరులు పాల్గోన్నారు.

## బిజెపి అధికారంలోకి వస్తే ఉచిత విద్యా, వైద్యాన్ని అందిస్తాం

**బిజెపి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు సాహు శ్రీలత**

**పెద్దేముల్, పిబ్రవరి 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తే ఉచిత విద్య, వైద్యాన్ని అందిస్తామని ఆ పార్టీ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు సాహు శ్రీలత అన్నారు. శక్తి కేంద్రం ఇంచార్జ్ శ్రీనివాస్ అధ్వర్యంలో ఆదివారం పెద్దేముల్ మండలంలోని మారెపల్లిలో ప్రజా గోస బిజెపి భరోసా కార్నర్ సమావేశానికి ఆమే ముఖ్య అతిథిగ హజరయ్యారు. మాజి యంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని నిరుపేదలైన విద్యార్థులకు జేకేయంఆర్ పౌండేషన్ ద్వారా రూ. 1500లను అందజేశారు. పెద్దేముల్ గ్రామంలో నిరుపేదలైన ఐదుగురికి 10 కిలోల చొప్పున బియ్యాన్ని, బ్లాంకెట్స్‌ను అందజేశారు.మండల బిజెపి అధ్యక్షుడు సందీప్‌కుమార్, బూత్ అధ్యక్షులు, అసెంబ్లి కన్వీనర్ రజనికాంత్, సోషల్ మీడియా కన్వీనర్ యాదయ్య,సీనియర్ నాయకులు శంకర్ తదితరులు పాల్గొన్నారు.



ఎడ్యూకేషనల్ ఫెయిర్ ప్రారంభిస్తున్న మండల విద్యాధికారి

## ఎడ్యూకేషనల్ ఫెయిర్ అదుర్స్

**విద్యార్థులను అభినందించిన మండల విద్యాధికారి**

**తాండూరు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** తాండూరు పట్టణంలోని క్రిష్ణవేణి కాన్సెప్ట్ పాఠశాలలో ఆదివారం ఎడ్యూకేషనల్ ఫెయిను అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి వెంకటయ్యగౌడ్, తెలంగాణ రాష్ట్ర సైన్స్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్, ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎన్ రెడ్డి హజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా విదార్థులు ఏర్పాటు చేసిన విజ్ఞాన ప్రదర్శన, ఆకృతులు పలువురిని ఆకట్టుకున్నాయి. విద్యార్థులు వారి వారి మేదస్సును ఉపయేగించి నైపున్యాన్ని ప్రదర్శించారు. వివిద ఆకృతులతో ప్రదర్శనలను ఏర్పాటు చేశారు. వివిద రకాల వస్తువులను తయారుచేసి ప్రదర్శించారు. స్వచ్ఛత, పరిశుభ్రతతో పాటు వివిద రకాల వ్యవసాయ పరికరాలు, ఆట వస్తువులు, ఫోటోఫ్రేమ్‌లు, పేపర్ బొమ్మలు తదితర వస్తువులను తయారు చేసి ప్రదర్శించారు. అదేవిదంగా పర్యావరణం, వ్యవసాయానికి సంబందించి ఆయా వేషదారణలతో పాటు సంబందింత ప్రదర్శనలను ఏర్పాటు చేసి అథితులకు వివరించారు. ప్లాస్టిక్ వినియోగం, కర్మాగారాల వల్ల ఏర్పడు కాలుష్యం, వ్యవసాయం, త్రాగునీటి వ్యవస్థ, బొగ్గు తయారి, నీటినిల్వ, ఇంకుడు గుంతలు తదితర ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అదేవిదంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛభారత్‌తో పాటు బేటీ బచావ్- బేటీ పడావ్ తదితర పథకాలపై ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా అతిథులు విద్యార్థులు ప్రదర్శనలను ఆసక్తిగా తిలకించారు. ఆయా ప్రదర్శణలకు సంబందించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మరోవైపు విద్యార్థుల ప్రదర్శనలు తిలకించేందుకు పెద్ద ఎత్తున తల్లిదండ్రులు పాఠశాలకు వచ్చి ప్రదర్శనను తిలకించారు. విద్యార్థులలో దాగిఉన్న కళానైపుణ్యాన్ని వెలికితీసేందుకు పాఠశాలలో ఇలాంటి కార్యక్రమాలను ఏర్పాటు చేయడంపై విద్యాధికారి వెంకటయ్యగౌడ్ పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మల్లెపల్లి వెంకటేశం, ప్రిన్సిపాల్ ప్రశాంత్, డైరెక్టర్ సతీష్, పాఠశాల ఉపాధ్యాయ బృదం, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గోన్నారు.

## ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యంతో కాలిన హరితహారం మొక్కలు



ఆసుపత్రి పక్కన కాలిపోయిన టేకు మొక్కలు

**పెద్దేముల్, పిబ్రవరి 26, ప్రభాతవార్త:** పచ్చదనం- పరిశుభ్రత కోసం విరివిగా మొక్కలు నాటాలని ప్రభుత్వం లక్షలాది రూపాయిలు వెచ్చిస్తున్న కొందరి అలసత్వం వల్ల ప్రభుత్వ లక్ష్యం నీరు కారిపోతోంది. ఇందుకు ఉదహరణగా పెద్దేముల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పక్కన నాటిన మొక్కలు సిబ్బంది నిర్లక్షంతో కాలిపోయాయి. అయితే ఆసుపత్రిలో కాలం చెల్లిన మందులతో పాటు ఇతర వ్యర్థ పదార్థాలను ఆసుపత్రి పక్కన పడేసి సిబ్బంది నిప్పంటించారు. అయితే నిప్పంటించిన పక్కనే హరితహారం మొక్కలు ఉండటంతో అగ్నికి కొన్ని మొక్కలు కాలిపోయాయి. అయితే నిరంతరం సంరక్షణ చేయవలసిన సిబ్బందే నిర్లక్షంగా వ్యవహరించడంతో మొక్కలు కాలిపోయినట్లు తెలిసింది. ప్రభుత్వం హరితహారం కార్యాక్రమానికి నిధులు ఖర్చు పెడుతున్న కొందరి అధికారుల నిర్లక్షంతో అబాసుపాలువుతోంది. ఇది ఇలా ఉంటే ఆసుపత్రి పరిసరాలు పిచ్చి మొక్కలతో పాటు మురుగునీటితో కంపు కొడుతోంది. ఆసుపత్రి ఎదుటే ఎక్కడపడితే అక్కడ చెత్తచెదారం ఉన్న వాటిని పట్టించుకునే నాథులే కరువయ్యారు. నిత్యం ఆసుపత్రికి వచ్చె రోగులు పరిసరాలను చూసి అసంతృప్తిని వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికైన సంబందిత అధికారులు స్పందించి ఆసుపత్రిని చక్కదిద్దేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## ఆలయ నిర్మాణానికి తోడ్పాటునందిస్తాం

**ఉప్పల ట్రస్టు చైర్మన్, జడ్పీటీసీ వెంకటేశ్‌గుప్త**



సమావేశంలో మాట్లాడుతున్న ఉప్పల వెంకటేశ్‌గుప్త

**ఆమనగల్లు, ఫిబ్రవరి26, ప్రభాతవార్త:** ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని విఠాయిపల్లి గ్రామంలో నిర్మించతలపెట్టిన మేరిమ్మ యాడి గుడి నిర్మాణానికి ఉప్పల ఛారిటుబుల్ ట్రస్టు తోడ్పాటునందిస్తుందని ట్రస్టు చైర్మన్, తలకొండపల్లి జడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్‌గుప్త హామి ఇచ్చారు. ఆదివారం జరిగిన గుడి నిర్మాణ పనుల శంఖుస్థాపన కార్యక్రమంలో వెంకటేశ్‌గుప్త ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈమేరకు విఠాయిపల్లి గ్రామంలో గిరిజనులు పెద్ద ఎత్తున ర్యాలీగా వెళ్ళి వెంకటేశ్‌గుప్తకు ఘన స్వాగతం పలికారు. అనంతరం కాలినడకన గుడికి చేరుకుని అక్కడ జరిగిన ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. అనంతరం జరిగిన సమావేశంలో తలకొండపల్లి ఎంపిపి నిర్మల శ్రీశైలంగౌడ్, ఆమనగల్లు మున్సిపాలిటీ కౌన్సిలర్ సుజాతరాములు, గిరిజన పెద్దలు పాల్గొని ప్రసంగించారు. ఈసంధర్భంగా ఉప్పల వెంకటేశ్‌గుప్త మాట్లాడుతూ విఠాయిపల్లి గ్రామంలో మేరిమ్మ యాడి గుడి నిర్మాణంలో భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉందన్నారు. సర్పంచులు, నాయకులు, గ్రామస్థులు గోపాల్‌నాయక్, లలిత జ్యోతయ్య, లక్ష్మణ్‌నాయక్, దేవుల నాయక్, కిషోర్‌బాలురాజు, శ్రీనివాస్‌రెడ్డి, సురేష్, రమేశ్, జగధీశ్వర్‌గుప్త, శంకర్, రామ్‌నాయక్, బాలునాయక్, శ్రీనునాయక్, రామునాయక్, రాజునాయక్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా అంబభవాని,సేవాలాల్ మహారాజ్‌ల ఉత్సవాలు

**పూడూరు, పిబ్రవరి 26, ప్రభాతవార్త :** పూడూరు మండలం పరిధిలోని తిర్మలాపూర్ గ్రామంలో ఆదివారం అంబభవాని,సంతు సేవాలాల్ మహరాజ్‌ల ఊరేగింపు కార్యక్రమాలు ఘనంగా జరిగాయి.అంబభవాని,సంతు సేవాలాల్ మహరాజ్‌ల మందిరాల 7వ వార్షికోత్సవంలో భాగంగా శనివారం ఉదయం సేవాలాల్ మహరాజ్ మందిరంలో వేధపండితుల మధ్య యజ్ఞాలు,పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆదివారం నిర్వహించిన ఊరేగింపులో సంతు సేవాలాల్ మహరాజ్ పల్లకిసేవలో భక్తులు తండోపతండాలుగా పాల్గొని బంజారా పాటలతోపాటు నృత్యాలు చేస్తూ గ్రామంలో వీధివీధిన అంబభవాని,సేవాలాల్ మహరాజ్‌లకు స్వాగతం పలికారు.ఈ సందర్భంగా సర్పంచ్ కమ్లీబాయి పెంటయ్య అంబభవానిమాతా, సేవాలాల్ మహరాజ్‌లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ సంతు సేవాలాల్ మహరాజ్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సేవాలాల్ మహరాజ్ కమిటీ నాయకులు భానుప్రకాష్,గోపాల్,బాలు,రాంజీ,రాజా,వినోద్‌కుమార్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.



సేవాలాల్ మహరాజ్ పల్లకిసేవ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు



శ్రీనివాస్‌రెడ్డికి నివాళులర్పిస్తున్న కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేక్‌గౌడ

## కాంగ్రెస్ నేత శ్రీనివాస్‌రెడ్డికి అశ్రు నివాళి

**మేడ్చల్, ఫిబ్రవరి 26. ప్రభాతవార్త :** మేడ్చల్ మండలంలోని డబిల్‌పూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నేత, రాజకీయ కురవృద్ధుడు శ్రీనివాస్‌రెడ్డి మృతికి పలువురు నేతలు సంతాపం వ్యక్తం చేసి నివాళులర్పించారు. అనారోగ్యంతో శనివారం ఆయన అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం ఆయన నివాసానికి కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేక్‌గౌడ్, మాజీ ఎమ్మెల్యేలు మలిపెద్ది సుధీర్‌రెడ్డి, కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, కూన శ్రీశైలం గౌడ్, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, వివిద పార్టీల నేతలు విచ్చేసి బౌతికదేహం వద్ద పుష్పగుచ్ఛం సమర్పించి అశ్రు నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాడ సానుభూతిని తెలియజేశారు.

## మౌలిక వసతుల కల్పనకు కృషి



పూజ కార్యక్రమంలో పాల్గొన్న గౌడిచర్ల వెంకటేష్

**శంకర్‌పల్లి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** శంకర్‌పల్లి మండలం జన్వాడ గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తానని శంకర్‌పల్లి మండల బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గౌడిచర్ల వెంకటేష్ తెలిపారు. ఆదివారం జన్వాడ గ్రామంలో స్వంత నిధులతో, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య సహకారంతో విద్యుత్ స్థంబాలు, ట్రాన్స్‌ఫార్మర్‌లను ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందన్నారు. మంత్రి సబితాఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్య సహకారంతో అభివృద్ధి పనులకు సహకరిస్తామన్నారు. ఈకార్యక్రమంలో నాగరాజు, నర్సింహ్మ, జైపాల్, గోపాల్, వీరయ్య, మహేష్, జంగయ్య, బాగయ్య తదితరులు ఉన్నారు.

## ఆరుట్లలో బిజెపి శక్తి కేంద్ర సమావేశం



బిజెపి శక్తి కేంద్ర సమావేశంలో మాట్లాడుతున్న అరుణ్‌కుమార్

**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** మంచాల మండల పరిధిలోని ఆరుట్ల గ్రామంలో బిజెపి శక్తి కేంద్ర సమావేశం శనివవారం నూకం రాజు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅథితిగా అరుణ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పంచాయితీలకు ఇస్తున్న నిధులను అదేవిదంగా ప్రజలకు అందజేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. రానున్న రోజుల్లో బిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు ఓటుతో బద్ధి చెప్పి రాష్ట్రంలో బిజెపి పార్టీని అధికారంలోకి తీసుకరావాలని కోరారు.కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోగిరెడ్డి లచ్చిరెడ్డి,రాష్ట్ర నాయకులు వింజమూరి వెంకట్‌రెడ్డి,మాజీ వైస్ ఎంపిపి దన్నె భాషయ్య,జిల్లా కార్యవర్గ సభ్యులు అరుట్ల గ్రామ ఉప సర్పంచ్ పాండాల జంగయ్య,మండల అధ్యక్షులు గోవర్ధనా చారి,జనార్దన్ రెడ్డి,పాండు,పార్టీ నాయకులు,కార్యకర్తలు,ప్రజలు తదితరులు పాల్గోన్నారు.

## కేసిఆర్ అమలు చేస్తున్న పథకాలు దేశానికే దిక్సూచి

**బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి(బంటి)**



బొంగ్లూర్ చౌరాస్తాలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతున్న మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి(బంటి)

**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కేసిఆర్ తెలంగాణలో అమలు చేస్తున్న పథకాలు దేశానికే దిక్సూచి అని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి (బంటి) అన్నారు. ప్రగతి నివేదన పాదయాత్రలో భాగంగా 36వ రోజు ఆదివవారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని బొంగ్లూర్ గ్రామంలో జరిగింది.గ్రామంలోని ప్రతి కాలనీ,ప్రతి గడప తిరిగి ప్రజల సమస్యలను తెలుసున్నారు. బొంగ్లూర్ గ్రామంలోనిని చౌరస్తాలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ గత 8సంవత్సరాలుగా ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను అదేవిదంగా ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు.బొంగ్లూర్ గేట్ నుండి పటేల్ గూడ గ్రామం వరకు బీటీ రోడ్డు కోసం రూ.1.75కోట్లు,అదేవిందంగా గ్రామంలోని అనేక అభివృద్ధి కార్యక్రమాలకు సుమారు రూ.4.32కోట్లను ఖర్చు చేరసినట్లు వివరించారు.గతంలో రైతులు పంట పెట్టుబడి కోసం వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి రైతులు అప్పులపాలయ్యేవారని...ముఖ్యమంత్రి కేసిఆర్ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రతి సీజన్‌కు ఎకరాకు రూ.5వేలు పంటపెట్టు బడి సహాయం ఇస్తున్నారన్నారు. రైతును రాజును చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసిఆర్‌కే దక్కుతుం దన్నారు. గ్రామంలో ఖాళి స్థలం ఉండి ఇళ్లు కట్టుకునేవారికోసం రాష్ట్ర ప్రభుత్వ రూ.3లక్షలు ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు.అర్హులైన వారు మీసేవాలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.దేశంలో ఏరాష్ట్రంలో అమలు చేయని పథకాలు తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్నారు.రాబోయే రోజుల్లో తెలంగాణ పథకాలు దేశానికే దిక్సుచి కాబోతున్నాయన్నారు.ప్రగతి నివేదన పాదయాత్రలో బీఆర్ఎస్ పార్టీ ఆదిభట్ల మున్సిపాలిటీ అధ్యక్షులు జంగయ్య,ఎంపిపి కృపేష్,మున్సిపల్ వైస్ చైర్మన్ కళమ్మ,ఏయంసి చైర్మన్ ఏర్పుల చంద్రయ్య,నాయకులు శ్రీనివాస్ రెడ్డి, తిరుమల్ రెడ్డి,దర్శన్ గౌడ్,నర్సింహ్మ,రామారవు,ప్రభాకర్ పాల్గొన్నారు.

## కరాటేలో మేడ్చల్ విద్యార్థుల ప్రతిభ

**మేడ్చల్, ఫిబ్రవరి 26. ప్రభాతవార్త :** కరాటే చాంపియన్‌షిప్ పోటీల్లో మేడ్చల్ విద్యార్థులు ప్రతిభ కనబర్చి పథకాలు సాధించారు. సిద్దిపేటలో ఆదివారం నిర్వహించిన బీఆర్ అంబేద్కర్ 2023 ఫస్ట్ నేషనల్ లెవల్ కరాటే చాంపియన్‌షిప్ పోటీల్లో మేడ్చల్ పట్టణానికి చెందిన యూనివర్సల్ 369 కరాటే విద్యార్థినీవిద్యార్థులు పాల్గొని విజేతలుగా గెలుపొందారు. అండర్ 10 విభాగంలో విసీషా, తన్విక, అక్షిత, అండర్ 12 విభాగంలో వరుణ్ తేజ్, తబ్రేజ్, అభిరామ్‌లు, చైతన్య, మణికృత్, అండర్ 14 విభాగంలో బిట్టు, షానా, అండర్ 16 విభాగంలో ఇన్నోక్షన్, అనిల్, జాహ్నవి, మున్నా కుమార్‌లు గోల్డ్ మెడల్ సాధించారు. అదే విదంగా అనుప్ రాజ్, మేఘన. సాయి జస్వంత్‌లు సిల్వర్ పథకాలను సాదించారు. విజేతలను యూనివర్సల్ 369 కరాటే ఫౌండర్ సాయికుమార్, కోచ్ అక్షయ్, మంజుశ్రీలు అభినందించారు.



చైర్మన్ చంద్రారెడ్డిని సన్మానిస్తున్న మత పెద్దలు

## కురాన్ చదివిన చిన్నారులకు సర్టిఫికెట్ అందజేత

**నాగారం ఫిబ్రవరి26,ప్రభాతవార్త :** పవిత్రమైన కురాన్ పుస్తకాన్ని చిన్నారులు పట్టించడం సంతోషకరమని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు.మున్సిపాలిటీ పరిధిలోని 17వ.వార్డు సత్యనారాయణ కాలనీలో మదర్స చైర్మన్ ఎండి. మస్రూర్ అలం సాహెబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహమ్మదీయ తజ్విదులా కురాన్ కార్యక్రమానికి చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరైనారు.ముస్లిం మత పెద్దలు చైర్మన్ చంద్రారెడ్డికి నాయకులకు శాలువాతో ఘనంగా సన్మానించారు. కురాన్ చదువును ముగించిన సందర్భంగా జల్సా కార్యక్రమాన్ని సంతోషకరంగా జరుపుకున్నారు.అనంతరం పిల్లలకు చైర్మన్ చంద్రారెడ్డి కురాన్ పుస్తకంతో పాటు సర్టిఫికెట్లను అందజేశారు. వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్,కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్, అన్నంరాజు శ్రీనివాస్,కో ఆప్షన్ సభ్యుడు ఆదం షఫిక్,ఖాజా, మొహమ్మద్ జలీల్,ముస్లిం మతపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**చైర్మన్ చంద్రారెడ్డి**



వైద్య శిబిరంలో పరీక్షలు చేస్తున్న దృశ్యం

**నాగారం ఫిబ్రవరి26,ప్రభాతవార్త :** ఉచిత వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని ప్రశాంత్ నగర్ కాలనీ అసోసియేషన్ కార్యాలయంలో అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో అపోలో సంస్థ వారిచే ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమంలో ముఖ్యఅతిథిలుగా మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి స్థానిక కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకటరెడ్డి హాజరైనారు.ఈ వైద్య శిబిరంలో బిపి,షుగర్, థైరాయిడ్,తదితర ఉచిత పరీక్షలు నిర్వహించారు. 14వ.వార్డు కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్,ఎ.ప్రేమ్ చందర్ రెడ్డి,అధ్యక్షుడు బి. శ్రీనివాస్ గౌడ్,ప్రధాన కార్యదర్శి,మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ముఖద్వారా నిర్మాణ పనులకు భూమిపూజ



ముఖద్వారా పనులకు భూమిపూజ చేస్తున్న దృశ్యం

**నాగారం ఫిబ్రవరి26,ప్రభాతవార్త :** నాగారం మున్సిపాలిటీ పరిధిలోని ప్రశాంత్ నగర్ కాలనీ ముఖద్వారా నిర్మాణ పనులకు చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ... వార్డు అభివృద్ధికి తొలిమెట్టు కాలనీ ముఖద్వారమని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ మాదిరెడ్డి,వెంకట్ రెడ్డి,బిజ్జ శ్రీనివాస్ గౌడ్,అసోసియేషన్ సభ్యులు ,కాలనీవాసులు, పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా జరిగిన మల్లికార్జున స్వామి కళ్యాణం

**పూడూరు, పిబ్రవరి 26, ప్రభాతవార్త :** పూడూరు మండలం పరిధిలోని కడ్మూరు గ్రామ శివారులో ఉన్న మల్లికార్జున స్వామి దేవాలయంలో జరుగుతున్న ఉత్సవాల్లో భాగంగా ఆదివారం శ్రీ మల్లికార్జునస్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది.రెండు రోజులపాటు జరుగుతున్న మల్లన్న దేవాలయ ఉత్సవాల సందర్భంగా చివరిరోజు గ్రామంలోని మహిళలు ఉదయం పలు రకాల పిండివంటలు తయారుచేసి స్వామివారికి నైవేద్యం సమర్పించేందుకు ఒగ్గు కళాకారులు (బీర్లవారు)డోలు వాయిద్యాల మధ్య వీధివీధిలో కలియ తిరుగుతూ బోనాలతో గ్రామం నుండి దేవాలయం వరకు భారులు తీరారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పోతురాజుల విన్యాసాలు,శివ సత్తుల పూనకాలు భక్తులను ఆలరింపజేశాయి.మధ్యాహ్నం ఒగ్గు కళాకారులు (బీర్లవారు) కొమరవెల్లి మల్లన్న జీవత చరిత్రను కళారూపాలు (ఒగ్గుకథల) ద్వారా తెలియజేస్తూ,భాజా భజంత్రీలు,డోలు వాయిధ్యాల మధ్య శ్రీ మల్లికార్జున స్వామివారి (కొమరవెల్లి మల్లన్న-బ్రమరాంభల)కళ్యాణం చూడముచ్చటగా సాగింది. సాయంత్రం వేళలో నిర్వహించిన అగ్నిహోమంలో పోతురాజులు, శివ సత్తులు నడిచి భక్తులను ఆలరింపజేశారు.ఈ సందర్భంగా చుట్టు ప్రక్కల గ్రామాలవారు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి మ్రొక్కులు తీర్చుకున్నారు. దీంతో గ్రామం అంతా శ్రీ మల్లికార్జున స్వామివారి నామ స్మరణతో మార్మోగింది.

## ఆటల పోటీల్లో గెలుపు ఓటమిలు సహజం

**ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి**

**పూడూరు. ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** ఆటల పోటీలలో ఓటమీ, గెలుపు సహజం,ఓడినవారు నిరాశకు గురికాకూడదు,నేటి ఓటమి రేపటి గెలుపుకు నాందిగా భావించాలని పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి పేర్కొన్నారు.ఆదివారం పూడూరు మండలం పరిధిలోని మేడిపల్లి కలాన్ గ్రామంలో నిర్వహిస్తున్న మండల స్థాయి క్రికెట్‌టోర్నమెంట్‌కు ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలనుండే యువత మట్టిలో మాణిక్యాల్లా ఆటల్లో రాణించి దేశానికి ప్రాతినిధ్యం వహించిన క్రీడాకారులు ఎందరో ఉన్నారని గుర్తు చేశారు. ఆటల్లో చురుకుగా పాల్గొనే యువతకు శారీరక దారూఢ్యంతోపాటు మానసికోల్లాసంగా ఉండే అవకాశం ఉందని వివరించారు. పరిగి మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ అజారుద్దీన్, పిఎసిఎస్ మాజీ అదక్షుడు నర్సింహ్మారెడ్డి,సర్పంచ్ బుచ్చన్న యాదవ్,మండల స.హ చట్టం కన్వీనర్ ఎ వెంకటయ్య, రాకంచెర్ల తిరుమలనాథస్వామి దేవస్థానం చైర్మన్ నర్సింహ్మా,నాయకులు టి రాజేందర్, రఘు,రవి.హరీశ్వర్‌రెడ్డి,వినయ్‌రెడ్డి,పలు గ్రామాల ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



క్రికెట్ టోర్నమెట్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి

## ధరణి వాస శతకం, సాయినాథ శతకం పుస్తకాల ఆవిష్కరణ



పుస్తకాలను ఆవిష్కరిస్తున్న కసిరెడ్డి వెంకట్‌రెడ్డి

సైఫాబాద్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, తెలుగు భాషా చైతన్య సమితి ఆధ్వర్యంలో మండల గురునాథం రచించిన 'ధరణి వాస శతకం', ఎల్లికంటి జ్ఞానప్రసూన శర్మ రచించిన 'సాయినాథ శతకం' (పద్య ప్రసూనాలు) పుస్తకాలను ఆదివారం రవీంద్రభారతిలో ఉస్మానియా విశ్వవిద్యాలయం పూర్వాచార్యులు కసిరెడ్డి వెంకట్‌రెడ్డి అవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కవులు ఆదర్శంగా ఉండాలని ప్రజల అవసరాలకు అనుగుణంగా కవిత్వం రాయాలని సూచించారు. కవికి ఎంతో శక్తిగల అవకాశం ఉందని మానసిక వికాసంలోకి కవి వెళ్ళి మంచి కవితలు రాయాలని కోరారు. గురునాథం తన తల్లిని, గురువును అదర్శంగా తీసుకుని తన కవిత్వాన్ని అద్భుతంగా రచించారని కొనియాడారు. ధరణి అంటే భూమని ఆ భూమి చక్కగా ఆయన వర్ణించారని తెలిపారు. ప్రసూనశర్మ భక్తి ప్రభోదలతో చాలా అద్భుతంగా పద్యాలను రచించారని, అధ్యాత్మిక పరమైన అంశాలను ఆమె ఈ పుస్తకంలో పొందుపరచడం జరిగిందన్నారు. ఈ సభకు దోరవేటి చెన్నయ్య అధ్యక్షత వహించగా సభలో డా.డి.చంద్రశేఖర్‌రెడ్డి, డా.ఏనుగు నర్సింహారెడ్డి, చింతకుంట జగదీశ్, శానిమోని నర్సింహులు, గోపాల్‌జీ, బాలసరస్వతి, కోరెంక యాదయ్య, బసవోజు సుధాకరాచారి, చైతన్య సమితి వ్యవస్థాపకుడు బడేసాబ్, రచయితలు గురునాథం, జ్ఞానప్రసూనశర్మ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపికి రాజీనామా చేసిన సదాకేశవ రెడ్డి



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న సదాకేశవ రెడ్డి

కంటోన్మెంట్,ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు సదాకేశవ రెడ్డి బిజెపి పార్టీకి రాజీనామా చేసి కంటోన్మెంట్ బోర్డు ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల బరిలో ఉంటానని తెలిపారు. ఆదివారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కేశవ రెడ్డి మాట్లాడుతూ 18 నెలల క్రితం ఈటెల రాజేందర్ సమక్షంలో బిజెపిలో చేరడం జరిగిందన్నారు. కంటోన్మెంట్ బోర్డు ఎన్నికల్లో పార్టీ గుర్తులు లేకుండా ఇండిపెండెంట్ గుర్తులతో ఎన్నికలు జరుగుతాయన్నారు. 2006 నుంచి కంటోన్మెంట్ ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. తాను చేసిన సేవలను గుర్తించి 2015లో జరిగిన బోర్డు ఎన్నికల్లో బారీ మెజార్టీతో 2వ వార్డు ప్రజలు గెలిపించారన్నారు. బోర్డు ఉపాధ్యక్షునిగా పనిచేసి వంద కోట్ల రూపాయల వ్యయంతో రోడ్లు,డ్రైనేజీ, మంచినీరు వంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. వచ్చే బోర్డు ఎన్నికల్లో 2వ వార్డు నుంచి తన భార్య, 3వ వార్డు నుంచి తాను ఎన్నికలో బరిలో నిలిచి విజయం సాధిస్తామని దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో 2వ వార్డుకు చెందిన నాయకులు అశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సాయన్న సేవలు మరువలేనివి : జయప్రకాశ్



బొల్లారంలో ఎమ్మెల్యే సాయన్నకు నివాళులర్పిస్తున్న జయప్రకాశ్ తదితరులు

అడ్డగుట్ట, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే సాయన్న చేసిన సేవలు మరువలేనివని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జయప్రకాశ్ తెలిపారు. ఆదివారం బొల్లారంలో ఎమ్మెల్యే సాయన్న సంతాప సభలో ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా జయప్రకాశ్ ఆధ్వర్యంలో సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

### ఎమ్మెల్యే సాయన్న సేవలు మరువలేనివి : టీ.ఎన్.శ్రీనివాస్

కంటోన్మెంట్ నియోజకవర్గం ప్రజలకు, అభివృద్ధికి అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు, డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు ఇప్పించిన ఘనత ఎమ్మెల్యే సాయన్నకే దక్కిందని బోయిన్‌పల్లి మార్కెట్ చైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్ తెలిపారు. బిఆర్ఎస్ నేత సదానంద్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం మారేడ్‌పల్లిలోని డబుల్‌బెడ్‌రూమ్ కాలనీ వద్ద ఏర్పాటు చేసిన సంతాప సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో బస్తీ నాయకులు సురవి శ్యామ్ సుందర్ రెడ్డి, రాజు, శిరీస్, సాయికుమార్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, ఏ.ఎల్.హరి, వాజీద్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక్‌నగర్ డివిజన్‌లో స్ట్రీట్ కార్నర్ సమావేశం

నేరెడ్‌మెట్ ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: బీజెపి పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్ట్రీట్ కార్నర్ సమావేశం ఆదివారం వినాయక్‌నగర్ డివిజన్ పరిధిలోని వినాయక్‌నగర్‌లో శక్తి కేంద్రం ఇన్‌చార్జి, బీజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొమ్మతి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి పాల్గొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు కల్లబొల్లి మాటలు చెప్పి మోసం చేస్తుందని తెలిపారు. ప్రాజెక్టుల పేరుమీద ఎన్నో వేల కోట్లు దోచుకుంటున్నారని తెలిపారు. తెలంగాణలో ఎంతో మంది నిరుద్యోగులు ఉన్నారని వారికి ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఇప్పటి వరకు విడుదల చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో బీజెపి నాయకులు గౌలికర్ ఆనంద్, మంగేష్, మణిరత్నం, సంతోష్, శంకర్‌గౌడ్, సంతోష్ చారి, రాము, అజయ్, అనిల్, సర్వేష్ యాదవ్, మహిళా నాయకురాళ్ళు అంజలి, మహేస్, సంతోష్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులపై కూడా ఉంది



చంద్రాగార్డెన్‌లో జెనెక్స్ పాఠశాల వార్షికోత్సవంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న విద్యార్థినులు

యూసుఫ్‌గూడ, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త : విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులపై కూడా ఉందని కార్పొరేటర్ సబీహ గౌసుద్దీన్ అన్నారు. గాయత్రి నగర్‌లోని జెనెక్ట్స్ స్కూల్ 5వ వార్షికోత్సవ వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. ఈసందర్భంగా విద్యార్థిని విద్యార్థులు సాంస్కృతికా కార్యక్రమాలు నాటికలు పాటలతో అలరించారు. విద్యార్థులకు పాఠశాలలో ఆటల పోటీలు క్విజ్ కాంపిటీషన్, నిర్వహించగా వాటిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కార్పొరేటర్ బహుమతులను ప్రశంస పత్రాలను అందజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఎప్పటికపుడు క్రమశిక్షణలతో కూడిన విద్యను అభ్యసించడంతో పాటు ప్రస్తుత తరుణంలో కొత్త తరహాలో మేదాశక్తిని పెంపొందించుకునే విదంగా ఈపోటీ ప్రపంచంతో పోటీ పడే విధంగా ఎంతో విజ్ఞానంతో ముందుకు వెళ్ళాలన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ బి.శ్రీలత, సియివో బి.జితేందర్, మానేజింగ్ డైరెక్టర్ మల్లిఖార్జున్, తదితరులు పాల్గొన్నారు.

## యాదవుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి : ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డి



మల్లేష్ యాదవ్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డి, బండారి లక్ష్మారెడ్డి

నాచారం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: యాదవుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని ఉప్పల్ ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డి పేర్కొన్నారు. కొమురవెల్లి మల్లన్న దేవాలయ పాలక మండలి సభ్యులుగా నియమించబడిని ఎర్రగొల్ల మల్లేష్ యాదవ్‌కు ఆత్మీయవ సన్మాన కార్యక్రమానికి ఆదివారం నాచారంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డి మాట్లాడుతూ ఎర్రగొల్ల మల్లేష్ యాదవ్ కొమురెల్లి మల్లన్న పాలకమండలి సభ్యులుగా నియమించేందుకు బీఆర్ఎస్ నాయకులు బండారి లక్ష్మారెడ్డి చేసిన కృషి గొప్పదని ఆయన నియామకం గురించి మంత్రి హరీష్ రావు తనకు ఫోన్ చేసి అడిగారని తాను మల్లేష్ యాదవ్‌కు ఇవ్వమని చెప్పడం జరిగిందన్నారు. బిఎల్ఆర్ ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ నాయకులు బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పనిచేసే మల్లేష్ యాదవ్ పాలకమండలి సభ్యులుగా నియమించబడటం సంతోషం అన్నారు. బిఎల్ఆర్ ట్రస్ట్ ఆద్వర్యంలో నియోజక వర్గంలో ఎన్నో కార్యక్రమాలను చేపడుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయిజన్ శేఖర్, అల్లాడి కృష్ణ, బాలయ్య యాదవ్, సర్వసత్తయ్య యాదవ్, విఠల్ యాదవ్, బిక్షపతి యాదవ్, శ్రీశైలం యాదవ్, సంపత్, జనార్ధన్, నరసింహ్మా యాదవ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## వైద్యం ఖరీదైన వ్యవహారంగా మారుతోంది

### డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్



ఉచిత ఈఎన్‌టీ వైద్య శిబిరంలో అందిస్తున్న వైద్య సేవలను పరిశీలిస్తున్న డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్

సికింద్రాబాద్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్తః నిరుపేదలకు వైద్య సదుపాయాలను కల్పించేందుకు నిత్యం కృషి చేస్తున్నామని డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్ అన్నారు. సీతాఫల్ మండిలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉచిత ఈఎన్‌టీ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యం ఖరీదైన వ్యవహారంగా మారిన నేపద్యంలో పేదలకు సైతం వైద్య సేవలు ఉచితంగా అందించేందుకు కృషి చేస్తున్నా మని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్‌లు సామలహేమ, కందిశైలజ, సుంకు రాంచందర్ ఇతర నేతలు పాల్గొన్నారు.

## ఆటోడ్రైవర్లు ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించాలి

సికింద్రాబాద్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్తః నగరంలో గత కొంత కాలంగా ఆటో డ్రైవర్‌ల జీవణ ప్రమాణాలు సన్నగిల్లుతున్నాయని ఏఐటీయూసీ ఆటోయూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మహ్మద్ ఉమర్‌ఖాన్ అన్నారు. సికింద్రాబాద్ రేతిఫైల్ బస్టాండ్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఆటోస్టాండ్‌ను ప్రారంభించారు. 50 మంది ఆటోడ్రైవర్‌లు ఆటోయూనియన్‌లో సభ్యత్వం తీసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యాక్రమంలో ఆయన మాట్లాడుతూ నగరంలో కొన్ని కొత్తకొత్త రవాణ సేవలు అందుబాటులోకి వస్తుండడంతో ఆటో డ్రైవర్‌లు ఇబ్బందులు పడాల్సివస్తోందని అన్నారు. ఆటో డ్రైవర్‌లు ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడంలో దృష్టిసారించి ప్రయాణికుల మన్ననలు పొందాలని కోరారు. ఈ కార్యాక్రమంలో రాష్ట్ర ప్రధానకార్యదర్శి బి. వెంకటేశం, మల్లేష్, లతీఫ్, హరిదర్శన్, లక్ష్మణ్, ఆంజనేయులు, హనుమంతరావు, సంతోష్, అజయ్, ఇర్ఫాన్, జితేందర్, లక్ష్మణ్‌గౌడ్‌లు పాల్గొన్నారు.

## దేవాలయాల అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే ముఠాగోపాల్

చిక్కడపల్లి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: దేవాలయాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. అడిక్‌మెట్ డివిజన్‌లోని వీరబ్రహ్మేంద్రస్వామి మందిర యాగశాల పునర్‌నిర్మాణ ప్రారంభోత్సవ కార్యక్రమం ఆదివారం జరిగింది. ముఖ్యఅతిథిగా ముఠాగోపాల్ హాజరై ఆలయంలో హోమం నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర యువనేత ముఠాజైసింహా, డివిజన్ కార్యదర్శి సురేందర్, రమేశ్, శ్యామల, అనురాధ, శ్యామ్‌సుందర్ చిట్టి, కొండపల్లి మాదవ్, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### గాంధీనగర్‌లో ప్రధానమంత్రి మోదీ మన్‌కీబాత్

చిక్కడపల్లి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: ప్రధాన మంత్రి ఆదివానం తన రేడియో కార్యక్రమం 'మన్‌కీ బాత్' దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించే కార్యక్రమాన్ని ఆదివారం గాంధీనగర్ డివిజన్‌లోని గిరినగర్ బస్తీలో స్థానిక కార్పొరేటర్ ఎ.పావనీ వినయ్‌కుమార్‌తో కలిసి స్థానికులు విన్నారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం పూర్వ జిల్లా అధ్యక్షుడు ఎ.వినయ్ కుమార్, డివిజన్ బిజెపి అధ్యక్షుడు రత్నాసాయిచంద్, స్థానిక నేతలు శ్రీకాంత్, ఉమేశ్, మహమూద్, సాయి కుమార్, తరుణ్‌యాదవ్, రాజు, హనుమంతు, విజయలక్ష్మి, తులసి తదితరులు పాల్గొన్నారు.

## వైద్య ఆరోగ్య శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

### కార్పొరేటర్ పావనీ వినయ్‌కుమార్



కార్యక్రమంలో పాల్గొన్న గాంధీనగర్ కార్పొరేటర్ పావనీ వినయ్‌కుమార్

చిక్కడపల్లి,ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయ్‌కుమార్ కోరారు. పేదలకు ఎక్కడైతే ఆరోగ్యసేవలు అందవో ఆ ప్రాంతంలో వైద్యసేవలను అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఆదివారం గాంధీనగర్‌లోని జనప్రియ అబోడ్స్ అపార్ట్‌మెంట్‌లో షెనాయి హాస్పిటల్ ప్రతినిధి సురజ్ ఉత్తమ్, ఎం.మశ్చేందర్‌యాదవ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్యులు డాక్టర్ పద్మశ్రీధర్, డాక్టర్ సుఖ్వీందర్ బింద్రా, డాక్టర్ యోషిత, డాక్టర్ నేహా పాల్గొని వైద్య పరీక్షలను నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులను అందించి వైద్య సలహాలను అందించారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం నగర పూర్వ అధ్యక్షుడు ఎ.పావనీ వినయ్‌కుమార్, మురళీ, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సంఘ సేవకులు వెంకటేష్‌గౌడ్ జన్మదిన వేడుకలు



జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులతో మాట్లాడుతున్న వెంకటేష్‌గౌడ్

పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి26 ప్రభాతవార్త: సామాజిక కార్యకర్త, సంఘ సేవకులు, ఎంవీఆర్ గ్రూపు చైర్మన్ మూల వెంకటేష్‌గౌడ్ జన్మ దినం సందర్భంగా ఆదివారం అభిమానులు, శ్రేయోభిలాషులు గచ్చిబౌలిలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుక లకు రాజకీయ నాయకులు, సంఘ సేవకులు ఇతర రంగాల ప్రముఖులు వెంకటేష్‌గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అతిథులు మాట్లాడుతూ వెంకటేష్‌గౌడ్ చేసిన సేవలను కొనియాడుతూ అభినందనలు తెలియజేశారు.

## సాయి బాలాజి టౌన్ షిప్ ఫేజ్-2 సంక్షేమ సంఘం ఎన్నిక



కాలనీ సంక్షేమ సంఘం నూతన కమిటీ సభ్యులు

సైదాబాద్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: అల్మాస్‌గూడ శ్రీ సాయి బాలాజి టౌన్ షిప్ ఫేజ్-2 సంక్షేమ సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా బీరం మధుకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కొత్తపల్లి ముకుందరెడ్డి, ఉపాధ్యక్షులుగా వి.సుకన్య, కోశాధికారిగా జి.రవీ ందర్‌లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ శ్రీ సాయి బాలాజి టౌన్ షిప్ ఫేజ్-2లోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు.

### రెడ్డి కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా వెంకటరెడ్డి

సాగర్ రింగు రోడ్డు సమీపంలోని రెడ్డి కాలనీ సంక్షేమ సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కొండ వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గుత్త శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా కోమటిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, జి.నర్సిరెడ్డి, కోశాధికారిగా కె.అంజిరెడ్డి, సంయుక్త కార్యదర్శులుగా కె.గోపాల్‌రెడ్డి, ఎల్.నారాయణరెడ్డిలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు వెంకటరెడ్డి మాట్లాడుతూ రెడ్డి కాలనీలోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కె.రాజిరెడ్డి, దామోదర్‌రెడ్డి, వెంకటేశ్వర్‌గుప్తా, రమేష్, అశోక్‌గౌడ్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## గుడ్ మార్నింగ్ హాయత్‌నగర్ ద్వారా సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం



సమస్యలు తెలుసుకుంటున్న శ్రీధర్‌గౌడ్

హాయత్‌నగర్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: కాలనీల సమస్యలను ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని బీఆర్ఎస్ హాయత్‌నగర్ డివిజన్ కమిటీ అధ్యక్షుడు చెన్నగోని శ్రీధర్ గౌడ్ అన్నారు. గుడి మార్నింగ్ హాయత్‌నగర్ కార్యాక్రమం ద్వారా కాలనీలలో పర్యటించి పెండింగ్ సమస్యలను తెలుసుకుని అధికారులు, ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లడంలో భాగంగా ఆదివారం శ్రీధర్‌గౌడ్ దుర్గానగర్ కాలనీలో పర్యటించారు. ఈసందర్భంగా కాలనీలో భూగర్భ డ్రైనేజీ సమస్యతో పాటు తాగునీటి పైప్‌లైన్ పనులు అసంపూర్తిగా ఉన్నాయని, విద్యుత్ స్థంభాలు సైతం అవసరం ఉన్నాయని కాలనీవాసులు వివరించారు. సమస్యలను ఎమ్మెల్యేకు వివరించి సాధ్యమయినంత త్వరగా పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు పారంద రమేష్, ద్యాగల రాకేష్‌కుమార్, కాలనీ ప్రతినిధులు శ్రీనివాస్, శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

### ఉప్పల్ ఆటో డ్రైవర్స్‌అసోసియేషన్ అధ్యక్షునిగా ప్రమోద్

ఉప్పల్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : ఉప్పల్ ఆటో డ్రైవర్స్‌వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షునిగా బిజెపి మేడ్చల్ జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ క్యాదరి ప్రమోద్ కుమార్ ఎన్నికైయ్యారు. ఈ మేరకు ఆదివారం జరిగిన సమావేశంలో ఆటో యూనియన్ కమిటిని ఎన్నుకున్నారు. ఆటో డ్రైవర్స్ అసోసియేషన్ వర్కింగ్ ప్రసిడెంట్‌గా సలీమ్, ప్రధాన కార్యదర్శిగా యాదగిరి, ఉపాధ్యక్షులుగా ఆశు, నయిమ్, జగదీష్, సంయుక్త కార్యదర్శిగా సద్దాం, అడ్వయిజర్‌గా ఖదీర్, ఎర్ర నరసింహా, సడక్, హంజా నియమితులైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. ఆటో డ్రైవర్ల సంక్షేమానికి తమ వంతు కృషి చేస్తామని క్యాదరి ప్రమోద్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## మోడీ మన్‌కీబాత్‌ను వీక్షించిన బిజెపి నేతలు

ఉప్పల్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : ప్రధాని నరేంద్రమోడీ మన్‌కీబాత్ కార్యక్రమాన్ని ఆదివారం హబ్సిగూడ డివిజన్‌కు చెందిన పలువురు బిజెపి నేతలు వీక్షించారు. డివిజన్ అధ్యక్షుడు కక్కిరేణి హరీష్ ఆధ్వర్యంలో బిజెపి నేతలు సంజయ్‌పటేల్, సుమన్‌రావు, రవీందర్‌రెడ్డి, రంగ రవి, హేమంత్ మూలే, ప్రవీణ్ తదితరులు పాల్గొని ప్రధాని మోడీ కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కక్కిరేణి హరీష్ మాట్లాడుతూ ప్రధాని మోడీ చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న పథకాలు ప్రతి ఒక్కరికి అందించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నేతలు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

హయత్‌నగర్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: నేటి యాంత్రిక జీవనంలో ప్రతిఒక్కరు ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని రాఘవేంద్రకాలనీలో కాలనీ సంక్షేమసంఘం ఆధ్వర్యంలో కామినేని ఆసుపత్రి సౌజన్యంతో ఏర్పాటు చేసిన హెల్త్‌క్యాంపును ఆయన ఆదివారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం ప్రజారోగ్యంపై నిర్లక్ష్యం చూపుతోందని, కార్పొరేట్ వైద్యాన్ని పేదలకు అందేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. కేంద్రం ప్రజలకు ఉచిత వైద్యం అందించేందుకు ఎన్నో పథకాలు ప్రవేశపెడుతోందని తెలిపారు. కానా రాష్ట్ర ప్రభుత్వం వాటిని పేదలకు అందకుండా అడ్డుపడుతోందన్నారు. వైద్యం అందక ఏ ఒక్కరు ప్రాణాలు కోల్పోరాదన్నారు. కార్పొరేట్ ఆసుపత్రులు సామాజిక సేవా దృక్పదంతో ఏర్పాటు చేస్తున్న ఉచిత వైద్య శిబిరాలను కాలనీవాసులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు నర్సయ్య, ప్రధాన కార్యదర్శి చిన్న, నాయకులు ఎర్రవెల్లి సత్యనారాయణ, గంగాని శ్రీను పాల్గొన్నారు.

## వనస్థలిపురంలో ఉచిత గుండె వైద్య శిబిరం

వనస్థలిపురం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: వనస్థలిపురంలోని శ్రీకృష్ణ ఎండో అండ్ దయాబెటిక్ సెంటర్‌లో యశోద హాస్పిటల్ సోమాజిగూడ ఆధ్వర్యంలో ఉచిత గుండె వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరంలో ఉచితంగా కార్డియాలజీ కన్సల్టేషన్, 2డి ఎకో, ఈసీజీ పరీక్షలు ఉచితంగా చేయడం జరిగింది. ఇందులో 100 మంది కన్సల్టేషన్ సేవలను వినియోగించుకున్నారు. కార్యక్రమంలో కార్డియాలజీ నిపుణులు డా.జగదీష్ మాదిరెడ్డి, శ్రీకృష్ణ ఎండో అండ్ దయాబెటిక్ సెంటర్ ఎండీ డా.జె.నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## టిడిపి యువగళం పాదయాత్ర సిడి ఆవిష్కరణ



తెలుగుదేశం పార్టీ సిడి ఆవిష్కరిస్తున్న టిడిపి అధినేత చంద్రబాబు, అశోక్‌కుమార్‌గౌడ్ తదితరులు

ఉప్పల్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో మల్కాజిగిరి టిడిపి నేత కందికంటి అశోక్‌కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో రూపొందించిన టిడిపి యువగళం సిడిని ఆదివారం టిడిపి అధినేత చంద్రబాబు అవిష్కరించారు. ఈ మేరకు టిడిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో టిడిపి అధినేత చంద్రబాబు, మల్కాజిగిరి టిడిపి అధ్యక్షుడు కందికంటి అశోక్‌కుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అశోక్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. ఇంటింటికి వెళ్లి బొట్టు కార్యక్రమం చేపట్టాలని సూచించారు. తెలుగుదేశం పార్టీ హయాంలో చేపట్టిన పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి డివిజన్ అధ్యక్షుడు తిక్క ప్రకాష్, హరికృష్ణ పాల్గొన్నారు.

## నిరంతర నిఘా సీసీ కెమెరాలతోనే సాధ్యమవుతుంది : మహేందర్‌గౌడ్



ఓంనగర్ కాలనీలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ఏర్పాటు అవగాహన సదస్సులో మాట్లాడుతున్న బండ్లగూడ జాగీర్ మేయర్ మహేందర్‌గౌడ్

నార్సింగి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : నిరంతర నిఘా ఒక్క సీసీ కెమెరాలతోనే సాధ్యమవుతుందని, ప్రజలందరూ తమ ఇళ్లు, కూడళ్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం కిస్మత్‌పూర్‌లోని ఓంనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సుధార్(ఆజీ ఆర్మీ జవాన్) ఆధ్వర్యంలో సీసీ కెమెరాల ఏర్పాటు ఆవశ్యకతపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మహేందర్‌గౌడ్ మాట్లాడుతూ ఒక్క సీసీ కెమెరా 100.మంది పోలీసులతో సమానంగా పని చేస్తుందన్నారు. గత ఐదారేళ్లుగా హైదరాబాద్ మహానగరం, దాని శివారు ప్రాంతాలలో సీసీ కెమెరాల ఏర్పాటు పెరగడంతో క్రైమ్ శాతం 70.శాతం వరకు తగ్గిందన్నారు. దొంగలు, నేరగాళ్లు ఎక్కడ సీసీ కెమెరాలుంటే అక్కడ నేరాలు చేస్తే పట్టుబడిపోతామన్న భయంతో అటువైపుకు రావడం లేదన్నారు. అనేక నేరాల చిక్కుముళ్లు సీసీ పుటేజీల ద్వారా పోలీసులు విప్పారని, నేరగాళ్లకు శిక్షలు పడేలా చేశారని వివరించారు. కోటి రూపాయలు పెట్టి ఇళ్లు కొని కేవలం రూ.20.వేలు వెచ్చించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడంలో మనం కక్కుర్తి పడుతుంటామని, మన భద్రత కోసం సీసీ కెమెరాలు ప్రజలందరూ విధిగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాల ఏర్పాటుపై ప్రజలలో అవగాహన పెంచేందుకు మావంతు పూర్తి సహకారం అందిస్తామని మేయర్ మహేందర్‌గౌడ్ స్పష్టం చేశారు. అనంతరం డిసిపి వెంకట్‌రాములు మాట్లాడుతూ ప్రజల భద్రత కోసం పోలీసు శాఖ అహర్నిషలు కష్టపడుతుందన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటు కోసం ప్రజలలో పెద్ద ఎత్తున అవగాహన కల్పిస్తున్నామన్నారు. ప్రజలు విధిగా ఇళ్లు, ప్రధాన కూడళ్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం చాలా అవసరమన్నారు. ఇళ్లకు తాళం వేసి ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఇంట్లో విలువైన బంగారు నగలు, ఇళ్ల డాక్యుమెంట్లు, నగదు ఉంచవద్దని, లాకర్లలో పెట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ అధ్యక్షులు గోకరి సురేష్‌గౌడ్, స్థానిక కార్పోరేటర్ శ్రీలతగౌడ్, డిఐ పవన్ కుమార్, ఎస్.ఐ ఖలీల్ పాషా, సుధార్, నదీం, నరేందర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలోనే సమస్యలు పరిష్కారం: సామ రంగారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న సామ రంగారెడ్డి

ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త: బిజెపి కార్పొరేటర్ల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతున్నాయని రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు సామ రంగారెడ్డి, కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ పవన్‌కుమార్ పేర్కొన్నారు. ప్రజాగోస బీజేపీ భరోసా కార్నర్ మీటింగ్ కొత్తపేట డివిజన్ ప్రజయ్‌నివాస్ పేస్ 2కాలనీలో జరిగిన సమావేశానికి వారు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ గతంలో వేసిన డ్రైనేజ్‌లైన్ పాడైపోయి ఎంతో ఇబ్బందులకు గురవుతుండటంతో శాశ్వత పరిష్కారంగా నూతన డ్రైనేజ్‌లైన్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. కాలనీని పరిశుభ్రంగా ఉంచడంతోపాటు, ఐమాక్స్‌లైట్స్ త్వరలో ఏర్పాటు చేస్తామని అన్నారు. కాలనీలో కబ్జాలకు గురవుతున్న భూమిని కాపాడి తెలంగాణ పార్క్ ఏర్పాటు చేశామన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో బిజెపి అధికారంలోకి వస్తే మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎలిమినేటి జంగారెడ్డి, యాప్పల్‌గౌడ్, సుందర్‌నారాయణ, శ్రీనివాస్‌రెడ్డి, సాయినాథ్‌గౌడ్, ఉపేందర్‌సింగ్, సైదుకు, గట్టు మహేష్, వెంకట్‌రెడ్డి, సాయి నర్సింహ, రైక శ్రీనివాస్ పాల్గొన్నారు.

### కేంద్ర నిధులను పక్కదారి పట్టిస్తున్న కేసీఆర్: రాణి రుద్రమదేవి

కేంద్రం రాష్టానికి అందిస్తున్న నిధులను ముఖ్యమంత్రి కేసీఆర్ పక్కదారి పట్టిస్తున్నారని బిజెపి రాష్ట్ర నాయకురాలు రాణిరుద్రమదేవి, ఆర్కేపురం డివిజన్ కార్పొరేటర్ రాధాధీరజ్‌రెడ్డి ఆరోపించారు. ప్రజాగోస బిజెపి భరోసా కార్నర్ మీటింగ్ సిరినగర్ చిత్రలేఔట్ కాలనీలో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలకు 30శాతం రిజర్వేషన్ అందిస్తున్న ఏకైక పార్టీ బిజెపి అని గుర్తుచేశారు. మీకుటుంబ ఫామ్ హౌస్‌ల కోసమేనా తెలంగాణను తెచ్చుకుంది అని ప్రశ్నించారు. రానున్న ఎన్నికలలో బిఆర్ఎస్ ను ప్రజలు తరిమికొడతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్ట ఉపేందర్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షులు, మహిళా మోర్చా అధ్యక్షురాలు, బూత్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.